నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 07, ఆగష్టు 2024 | 16 పేజీలు



22 గేట్లు ఎత్తివేత

నాగార్జునసాగర్ రేడియల్ క్రస్టు గేట్లు ఎత్తివేత

కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది

తెల్లని పాలధారలా పులిచింతల వైపు కృష్ణమ్మ పరుగులు

# నాగార్జున సాగర్‌కు కొనసాగుతున్న వరద

16లో...



# పేద ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ఒక వరం

నియోజక వర్గ వ్యాప్తంగా 325 చెక్కులు పంపిణీ

## డిగ్రీ, జూనియర్ కళాశాలలకు రూ.కోటి మంజూరు- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 6 ప్రభాతవార్త*


పేద ఆడపడుచుల వివాహాలకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకం ఒక వరంలాంటిదని పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ పర్యటనలో భాగంగా క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని 325 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేయడంతోపాటు పట్టణంలోని వంద పడకల ఏరియా అస్పత్రి, ప్రభుత్వ డి గ్రీ, జూనియర్ కళాశాలలను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళ సంక్షేమం కోసం ఎన్నో ప్రభుత్వ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ఏరియా ఆస్పత్రిలో వైద్యం కోసం వచ్చే పేదలకు కార్పోరేట్ వైద్య శాలల సేవలు అందించాలని కోరారు. ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామని, రోగులకు వైద్యసేవలతోపాటు మంచి భోజనం, మందులు అందించేలా చర్యలు తీసుకోవాలని సూపరిండెంట్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను ఆదే శించారు. ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ డిగ్రీ కళాశాలలను

9లో...

9 వ పేజీలో..

# అక్రమ రిజిస్ట్రేషన్‌లపై బిగుస్తున్న ఉచ్చు

- నిబంధనలకు విరుద్ధంగా చేసిన రిజిస్ట్రేషన్‌లపై సీరియస్
- అంతర్గత విచారణకు సిద్ధం అవుతున్న ఉన్నతాధికారులు



*భువనగిరి, ప్రభాతవార్త :*

నిబంధనలకు విరుద్ధంగా సాగిన రిజిస్ట్రేషన్‌ల డాక్యుమెంట్‌ల బాగోతంపై ఉచ్చులు బిగిస్తున్నట్లు కనిపిస్తుంది. భూములు ఏవైనా .. అమ్మ్యామ్యాలు సమర్పిస్తే వ్యవసాయేతర భూములను ప్రభుత్వ నిబంధనలను తృంగలో తొక్కుతూ కొంతమంది సబ్ రిజిష్టర్‌లు మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారన్న ఆరో పణలు లేకపోలేదు. ఎల్‌ఆర్‌ఎస్ ప్రొసీడింగ్ లేని ప్లాట్‌లతో పాటు అనుమతులు లేని ప్లాట్‌లు, అనధికారిక వెంచర్‌లలో ఎలాంటి క్రయవిక్రయాలకు రిజిస్ట్రేషన్‌లు చేయవద్దని ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. ఇదిలా ఉండగా .. యాదాద్రి జిల్లా పరిధిలోని బీ.బీ నగర్, యాదగిరిగుట్ట, బొమ్మలరామారం, భువనగిరి, చౌటుప్పల్, మోత్కూరు, ఆలేరు, గుండాల, ఆత్మకూరు(ఎం) తదితర మండలాల్లో కొంతమంది రియలేస్టేట్ వ్యాపారులు ప్రభుత్వం నుంచి అనుమతులు పొంది లే అవుట్‌లను నిర్వహిస్తే భారీ ఎత్తున ఆర్థిక భారం పడడంతో పాటు పది శాతం భూములను గ్రామపంచాయతీలకు అప్పగించాల్సి ఉంది. వీటికి పంగనామాలు పెట్టడానికి రియాల్టర్‌లు మండల కేంద్రంలోని తహసిల్దార్‌లను, సబ్‌రిజిష్టర్ కార్యాలయాలలోని సబ్ రిజిష్టర్‌లను మచ్చిక చేసుకుని బేరాసారాలు కుదుర్చుకుని చట్టంలోని కొన్ని లొసుగులను అడ్డం పెట్టుకుని దర్జాగా రిజిస్ట్రేషన్‌లను కొనసాగిస్తున్నారు. ఫాం ల్యాండ్ ముసుగులో అనధికారిక వెంచర్లను నిర్వహిస్తూ తహసిల్దార్ కార్యాలయాలలో గుంటలుగా పట్టాల మార్పిడి చేస్తూ అనధికాలంలోనే అవే భూములను

8లో..

# ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను ప్రజలు వినియోగించుకోవాలి

మండలంలోని గుట్టకింది అన్నారంలో ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి



*నల్లగొండ అర్బన్, ఆగస్టు 06, ప్రభాతవార్త :*

ప్రభుత్వ ఆసుపత్రులలో నేడు అన్ని సౌకర్యాలు, మందులు ఉన్నాయని, అవసరమైతే సిజేరియన్ ఆపరేషన్లు చేస్తున్నారని గవరనమెంట్ ఆసుపరతికి వస్తే ఎలాంటి డబ్బులు ఖర్చు చేయాల్సి న అవసరం లేదని ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను వినియో గించుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం కలెక్టర్ నారాయణరెడ్డి నల్గొండ మండలం గుట్టు కింది అన్నారం గ్రామాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాకలెక్టర్ గ్రామం అంతకలియతిరిగారు. పాఠశాల పక్కన పెంట కుప్ప ఉండడాన్ని గమనించి సంబంధిత వ్యక్తిని అప్పటికప్పుడే పిలిపించి

# పారిశుద్ధ్య పనులకు ప్రత్యేక నిధులు



- విద్యార్థుల సంఖ్య కనుగుణంగా నిధుల కేటాయింపు
- తొలగనున్న ఇబ్బందులు
- ఉత్తర్వులు జారీ చేసిన అధికారులు
- హర్షం వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

*ప్రభాతవార్త, సూర్యాపేట:*

ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్లను తొలగించిన తర్వాత పారిశుద్ధ్య పనుల నిర్వహణ ఇబ్బందిగా మారింది. గత ప్రభుత్వము స్కావెంజర్లను తొల గించడంతో పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులు ముందుకు సాగడం లేదు. గ్రామాల్లో, పట్ట ణాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య పనుల బాధ్యత గ్రామపంచాయతీ కార్మి కులకు అప్పగించారు. పని భారంతో వారు

16 వ పేజీలో.

# చండూరు పట్టణాన్ని అద్దంలా చేస్తా

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

### చండూరులో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

చండూరు,6ఆగష్టు,(ప్రభాతవార్త): చండూరు పట్టణాన్ని అద్దంలా చేస్తానని మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.మంగళవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని మాట్లాడారు.మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజీపడే ప్రసక్తి లేదని అన్నారు.చండూరు పట్టణంలో ప్రజా యుద్ధ నౌక గద్దర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతి సందర్భంగా చండూరు పట్ట ణంలో ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం చండూరు పట్టణంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి శంకుస్థాపనలు చేశారు.చండూరు పట్టణంలో మెరుగైన తాగునీటి సరఫరా కోసం అమృత్2.0 పథకంలో భాగంగా 9 కోట్ల 80లక్షల వ్యయంతో త్రాగునీటి అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా చండూరు పట్టణంలోని సమస్యలగురించి తెలుసని,అప్పుడే ప్రజలతో తనకు మంచి అనుబంధం ఏర్పడిందని గుర్తు చేశారు.చండూరులో మంచినీటి సమస్యను అధిగమించాలని అధికారులకు సూచించారు.ప్రతి రోజు నల్లాల ద్వారా వాటర్ వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.గత ప్రభుత్వం కాంట్రాక్ట ర్లకు బిల్లులు చెల్లించలేదని అన్నారు.అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీ తంగా ప్రతి ఒక్కరిని కలుపుకుపోతామని,గతంలో జరిగిన అవకత



వకలను సరిదిద్దాల్సిన బాధ్యత తనపై ఉందని,ఆక్రమణలకు గుర వుతున్న ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత సైతం తనదేనని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని, చండూరు పట్టణానికి అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించేవిదంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న,వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్,మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు,పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్,మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం,గాంధీజీ విద్యాసంస్థ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, కౌన్సిలర్లు కోడి వెంకన్న,అన్నపర్తి శేఖర్,కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ ముజా హిద్,భూతరాజు వేణు, అయిత రాజు మల్లేష్,బూతరాజు ఆంజ నేయులు,కదారి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ చాటారు, కొలువులు సాధించారు

### - ఏఈఈ ఉద్యోగాలు సాధించిన ఇరువురు నేరడవాసులు

చిట్యాల రూరల్, ఆగస్టు 06, (ప్రభాతవార్త): ఈరోజుల్లో ప్రభుత్వం ఉద్యోగం సాధించడమంటే ఆషామాషీ కాదు. తీవ్ర పోటీని తట్టుకునేందుకు నిరంతరం పుస్తకాలతో కుస్తీ పట్టాల్సి ఉంటుంది. పట్టుదలతో చదివితే సాధ్యం కానిదంటూ ఏదీ ఉండదని నిరూపించారు. యువతీ యువకులు, బిటెక్,ఎంటెక్ పూర్తిచేసుకొని ప్రణాళికబద్ధంగా పరీక్షకు సిద్ధమయ్యారు. సరదాలను వదులుకొని కష్టపడి చదివారు. నీటి పారుదల మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌లలో ఏఈఈ ఉద్యోగాలకు ఎంపికయ్యారు.

**నీటి పారుదల శాఖ ఏఈఈగా మిర్యాల సాయికృష్ణ ఎంపిక**



చిట్యాల మండలంలోని నేరడ గ్రామానికి చెందిన మిర్యాల వెంకటేశం పద్మ దంపతుల కుమారుడు మిర్యాల సాయికృష్ణ ఇటీవల టిజిపిఎస్సి ఉద్యోగ ఫలితాల్లో ప్రతిభ కనబర్చి నీటిపారుదల శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ)గా ఉద్యోగం సాధించాడు. చేనేత కుటుంబానికి చెందిన సాయికృష్ణ 1 నుండి 10 వరకు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో, ఇంటర్మీడియేట్ నల్లగొండలోని గీతాంజలి జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేశారు. కాకతీయ విశ్వవిద్యాలయం వరంగల్‌లో బిటెక్ పట్టా పొందాడు. గతేడాది టిజిపిఎస్సి నిర్వహించిన పరీక్షలో 37వ స్టేట్ ర్యాంకు సాధించి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లెక్చరర్‌గా ఎంపికై ప్రస్తుతం విధులు నిర్వహిస్తూనే ఏఈఈ పరీక్షకు సన్నద్ధమయ్యి ఉద్యోగాన్ని సాధించాడు. సాయికృష్ణ ఉద్యోగాన్ని సాధించడం పట్ల ఆయనను గ్రామస్తులు, తదితరులు అభినందించారు.

**మిషన్ భగీరథ ఏఈఈగా శ్రీమన్నారాయణ ఎంపిక**



చిట్యాల మండలంలోని నేరడ గ్రామానికి చెందిన చెరుపల్లి గోవర్ధన్ కృష్ణవేణి దంపతుల కుమారుడు చెరుపల్లి శ్రీమన్నా రానాయణ ఇటీవల టిజిపిఎస్సి ఉద్యోగ ఫలితాలలో ప్రతిభ కనబర్చిన మిషన్ భగీరథ శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ) ఉద్యోగం సాధించాడు. చేనేత కుటుంబానికి చెందిన శ్రీమన్నారాయణ 1 నుండి 10వ తరగతి వరకు గ్రామంలోని చిట్యాల పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలో, ఇంటర్మీడియేట్ హైదరాబాద్‌లోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేశారు. ఎంసెట్‌లో 4వేలు ర్యాంకు సాధించి సిబిఐటిలో బిటెక్ పూర్తిచేశాడు. ఐఐటి చెన్నైలో ఎంటెక్ గతేడాది పట్టా పొందాడు. తదుపరి ఎల్అండ్‌టి కంపెనీలో సివిల్ ఇంజనీర్‌గా ఎంపికై ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నాడు. ఏఈఈ పరీక్షకు ఉద్యోగాన్ని సాధించాడు. శ్రీమన్నారాయణ ఉద్యోగాన్ని సాధించడం పట్ల ఆయనను గ్రామస్తులు, తదితరులు అభినందించారు.

**పబ్లిక్ హెల్త్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఏఈఈగా దుస్స లావణ్య**



చిన్ననాటి నుండి అమ్మమ్మ ఇంటివద్ద ఉంటూ చదువుకొని ఓ యువతీ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ) ఉద్యోగానికి ఓ యువతి ఎంపికైంది. చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన ముషం సావిత్రమ్మ వద్ద తన మనుమరాలు దుస్స లావణ్య ఉంటూ ఆమె సహకారంతోనే ఆ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో పదో తరగతి వరకు చదివించింది. చదువులో మేటి కావడంతో బాసర ట్రిపుల్ ఐటిలో చేరి బిటెక్ పూర్తి చేసింది. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో ఎంటెక్ విద్యను పూర్తి చేసి పట్టా పొందింది. అమ్మమ్మ ముషం సావిత్రమ్మతో పాటు చిన్నాన్న మిర్యాల నరేందర్ అన్ని తామై చదువుల్లో అండగా నిలిచారు. దీంతో ఆమె టిజిపిఎస్సి ఉద్యోగ నోటిఫికేషన్ రాగానే పరీక్షకు సన్నద్ధమైన పరీక్ష రాసింది. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన పరీక్ష ఫలితాల్లో పబ్లిక్ హెల్త్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగాలలో ఏఈఈగా ఉద్యోగం సాధించింది. లావణ్య ఉద్యోగం సాధించడం పట్ల గ్రామస్తులు, కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : ఎంపిడిఓ

డిండి,ఆగస్టు 6, (ప్రభాతవార్త): స్వచ్ఛ దనం పచ్చదనం కార్యక్రమాన్ని ఈనెల 5వ తారీఖు నుండి 9వ తారీకు వరకు నిర్వహించే కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు ఈ కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో డానియల్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పారిశుధ్య కార్యక్రమాన్ని రోడ్ల వెంబడి చెత్తను వూడ్చి ఎత్తిపోశారు. సీజన్లో వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ ఏపిఎం పంచాయతీ కార్యదర్శి జంగయ్య, హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ రాధిక గ్రామపంచాయతీ సిబ్బంది ఏఎన్ఎం రుక్సానా, ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## శిశువుల సంపూర్ణ ఆరోగ్యం కోసం అంగన్వాడి కేంద్రాలు

### - సిడిపివో వెంకటలక్ష్మి

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 6 ప్రభాతవార్త



శిశువులకు సంపూర్ణ ఆరోగ్యం అందించే విధంగా అంగన్వాడి కేంద్రాలు పని చేస్తున్నాయని సిడిపివో వెంకటలక్ష్మి అన్నారు. మంగళవారం పట్టణంలోని 25వ వార్డులో ఉన్న 2వ అంగన్వాడి కేంద్రంలో తల్లులకు శిశువుల బరువు, తగ్గుట పెరుగుట వంటి అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. అనంతరం అంగన్వాడీ టీచర్లతో కలిసి గృహ సందర్శనకు వెళ్లి బరువు తక్కువ ఉన్న శిశువులకు బరువు పెరిగేందుకు తీసుకోవలసిన ఆహార పదార్థాలు, చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సోమమ్మ, అంగన్వాడి టీచర్లు ఎండి. నసీమాబేగం, సరళకుమారి, షహజాదిబేగం , మాలతి,సావిత్రి, వరలక్ష్మి, శిశువుల తల్లులు, గర్భిణీలు, చిన్నారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం-పచ్చదనంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీరేశం

కట్టంగూర్, ఆగస్టు 6,(ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు మొక్కలను నాటడంతోపాటు వాటిని సంరక్షించాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. సోమవారం మండలకేంద్రంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేసి మొక్కలను నాటారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ మొక్కలను నాటకపోవడం, ఉన్నవి నరికివేయడం మూలంగా నేడు పర్యావరణ సమతుల్యత దెబ్బ తింటుంద న్నారు. ప్రతి ఒక్కరు మొక్కల సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా మొక్కలను నాటి నీళ్ల పోశారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి ఎమ్మెల్యే వీరేశం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటిసిలు మాద యాదగిరి, మాజీ జడ్పీటిసి,పిసిసి డెలిగేట్ సుంకరబోయిన నర్సింహ, మాజీ ఎంపిపిలు జెల్లా ముత్తిలింగయ్య, రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్,కొండ లింగస్వామిగౌడ్, మండల ప్రత్యేక అధికారి, ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, కట్టంగూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ నస్పెంగ శ్రీను, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, నాయకులు మిట్టపల్లి శివశంకర్, కొంపెల్లి యాదయ్యగౌడ్,చెరుకు సైదులు,గట్టిగొర్ల సత్తయ్య, ఐతగోని నర్సింహ,గద్దపాటి దానయ్య, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, రెడ్డిపల్లి వీరస్వామి, మర్రి రాజు, ముక్కాముల శేఖర్, యర్కల లక్ష్మీనారాయణ,గోశిక అంజన్‌కుమార్,బుచ్చాల వెంకన్న, ఐతగోని సైదులు, చిత్రం శంకర్, ఏనుగు సైదులు, పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్‌గౌడ్, ఎపిఓ కడియం రాంమోహన్, ఎపిఎం కస్పరాజు సైదులు, వివిధ శాఖల అధికారులు, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.సభ్యులు కేశవులు, లచ్చయ్య, నూనె వెంకటేశ్వర్లు, సోమిడి శ్రీనయ్య, ఎలిమినేటి హుస్సేన్,గోరటి వెంకటయ్య,ఎనమల్ల నవీన్ పాల్గొన్నారు.



# ప్రభుత్వాలు మారిన ఉపకార వేత(నా)లు తీరావా

### రాష్ట్రంలో పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రీయంబర్స్‌మెంట్స్ విడుదల చేయాలి

### ఫీజులు విడుదల చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు

*నాగార్జునసాగర్ 06 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో ఉపకార వేతనాలు, ఫీజు రీయంబర్స్‌మెంట్స్ తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు అన్నారు. నల్గొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ అధ్యక్షతన నాగార్జునసాగర్ యూత్ హాస్టల్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు మాట్లాడుతూ గత ఆరేళ్ల నుండి విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజులను ప్రభుత్వం చెల్లించడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరానికి 14 లక్షల మంది విద్యార్థులు స్కాలర్‌షిప్స్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. వీరికి సంవత్సరానికి 3000 వేల కోట్లు అవసరమవుతాయి. కానీ 2019 నుండి ఇప్పటి వరకు బకాయిలు పేరుకోని ఉన్నాయి. 2019-2020, 800 కోట్లు, 2020-2021, 2356 కోట్లు, 2021-2022 2100.43 కోట్లు, 2022-2023, 2958.14 కోట్లు మొత్తం 8214.57 కోట్ల రూపాయల ఫీజుల బకాయిలు ఉన్నాయి. ప్రభుత్వం విద్యార్థులు ఆందోళనలు చేసినప్పుడు టోకెన్లు జారీ చేయడం తప్ప ట్రెజరీల నుండి ఒక రూపాయి కూడా నిధులు విడుదల చేయడం లేదు. ప్రైవేట్ యజమాన్యాలు ఫీజులు రాలేదనే పేరుతో విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదు. ఉన్నత చదువులకు వెళ్లాలనే విద్యార్థులు తల్లిదండ్రులు సర్టిఫికెట్స్ కోసం వడ్డీలకు అప్పులు చేస్తున్న దుస్థితి నెలకొంది. కళాశాల యజమాన్యాలు కూడా కళాశాల నడపడానికి బయట నుండి అప్పులు తెచ్చామని ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోవడంతో కళాశాలలు మూతవేసే పరిస్థితి ఉందని వాపోతున్నారు. తక్షణమే పెండింగ్ ఉపకార వేతనాలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా




కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్‌లో ఉండే విద్యార్థులను నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని అన్నారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, ఎస్సీ, ఎస్టీ, బిసి సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం కలగానే మారిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద మధ్య తరగతి విద్యార్థుల చదువులు మధ్యలోనే ఆపి వేసేందుకు కంకణం కట్టుకుందని అన్నారు. భవిష్యత్తులో సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచే విధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో విద్యార్థులతో కలిసి యాత్రలు చేసి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించే విధంగా భవిష్యత్తులో ఈ యాత్రలు ఉంటాయని నల్గొండ జిల్లా వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే వరకు ఎస్ఎఫ్ఐ పోరాటాలకు పిలుపు నివ్వడం జరిగిందన్నారు. బకాయిలో ఉన్న మెస్ చార్జీలు విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభత్వం కృషి చేయాలని లేనిపక్షంలో బలమైన విద్యార్థి ఉద్యమా లకు పిలుపునివ్వడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు లక్ష్మినారాయణ, నాగార్జునసాగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగదీష్, కోరె రమేష్, రమావత్ లక్ష్మణ్‌నాయక్, బుడిగ వెంకటేష్, హర్షవర్ధన్, రవిందర్, జగన్, చందు, వీరన్న, ప్రసన్న, సంపత్, సన్ని, ఇద్దిరాములు తదితరులు పాల్గొన్నారు.




## వైద్యం వికటించి బాలింత మహిళ మృతి

### ఆసుపత్రి ఎదుట బంధువుల ఆందోళన

### చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమణ

**రామన్నపేట, ఆగస్టు6 ప్రభాతవార్త** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం వికటించి ఓ బాలింత మహిళ మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. మోత్కూరు మండలం అనాజిపురం గ్రామానికి చెందిన కొల్లు మానస (25) రెండవ కాన్పు కోసం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి రాగా ఆసుపత్రిలోని గైనకాలజిస్టు డాక్టర్ శ్వేతాప్రియాంక ఈ నెల 5న ఆపరేషన్ ద్వారా డెలివరీ చేసింది.



మానసకు ఈ కాన్పులో ఆడబిడ్డకు జన్మనివ్వగా డెలివరీ అయినప్పటి నుండి సదరు డాక్టర్ మళ్ళీ మానసను పట్టించుకోక ఆస్పిటల్ నుండి వెళ్ళిపోయింది. మానసకు తీవ్రమైన బ్లీడింగ్ ఏర్పడటంతో అదే రోజు రాత్రి ఆరోగ్య పరిస్దితి విషమించడంతో బంధువులు అంబులెన్స్‌లో నల్లగొండ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమద్యంలో మానస మృతి చెందింది. మంగళవారం ఉదయం మానస బంధువులు వైద్యురాలి నిర్లక్ష్యం కారణంగానే మృతి చెందినట్లు ఆమెపై తగిన చర్యలు తీసుకుని మానస కుటుంబానికి న్యాయం చేయాలని ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం డి.సి.హెచ్ డాక్టర్ చిన్నానాయక్ మృతురాలి బంధువులతో చర్చించి వైద్యురాలిపై తగిన చర్యలు తీసుకుంటామని హామీనివ్వడంతో ఆందోళనను విరమించారు.



# పెండింగ్‌లోని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలి

### : సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు వెంకట్‌రెడ్డి

*సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త*

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న తాగునీటి ప్రాజెక్టులను సర్వతం పూర్తి చేయాలని సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం నారాయణపురం, చౌటుప్పల్ మంలాల సిపిఐ మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశం నారాయణపురంలో చౌటుప్పల్ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి అద్యక్షతన నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ప్రాజెక్టులను గాలికి వదిలేసిందన్నారు. మునుగోడుకు సాగునీరు అందించే ఎస్ఎల్‌బిసి, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను త్వరగా పూర్తి చేసి ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించాలన్నారు. రైతుల రుణమాఫీ విషయంలో ఎటువంటి కొర్రీలు లేకుండా అన్ని వర్గాల రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ వర్తింప జేయాలన్నారు. రైతులకు అందించె పెట్టుబడి సహాయం ను రూ.15 వేలు అందించాలన్నారు. వృద్దులు, వికలాంగులు, వితంతు పెన్షన్లకు ఎన్నికల ముందు ఇచ్చిన విధంగా వారికి అందించాలన్నారు. ఈ



సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శులు గోద శ్రీరాములు, నెల్లికంటి సత్యం, బచ్చునగోని గాలయ్య, కె.శ్రీనివాస్, దుబ్బాక భాస్కర్, చిలివేరు అంజయ్య, కలకొండ సంజీవ, పొట్ట శంకరయ్య, పొట్ట సత్యం, ముత్యాల అంజయ్య, ముత్యాలు, యాదయ్య, నర్సింహా, బద్దుల సుధాకర్ యాదవ్, టి.రాములు, ఊడుత రామలింగయ్య, సుధార్, మంచాల జంగయ్య, బైకని రాజు, మోత్య, పందుల యాదగిరి తదితరులున్నారు.

## పీడీఎస్ బియ్యం సీజ్

*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 6:*



అక్రమంగా నిల్వ ఉంచిన 20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని హాలియా మున్సి పాలిటీ పరిధిలోని అనుములలో పెద్దవూర డీటీసీఎస్ ముక్తార్ అధ్వర్యంలో దాడులు నిర్వ హించి సోమవారం రాత్రి సీజ్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అనుములకు చెందిన డీలర్ సైదులు పీడీఎస్ బియ్యాన్ని అదే ఊరిలో దండెం మహేష్ ఇంట్లో అక్రమంగా నిల్వ చేశాడని సమాచారం మేరకు దాడులు నిర్వహించి పరిశీలించగా అక్కడ 20 క్వింటాళ్ల బియ్యం లభ్యం అయినట్లు పేర్కొన్నారు. వారిపై 6ఏ కేసు నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు. రేషన్ కార్డుదారుల నుంచి బియ్యం కొనుగోలు చేసినట్లైయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈదాడుల్లో అర్.ఐ. వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది

### : ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

**బీబీనగర్, ఆగస్టు 6 ప్రభాతవార్త** ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని బ్రాహ్మణ పల్లి గ్రామంలో మంగళవారం జరిగిన స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భావితరం ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి మొక్కలను నాటాలన్నారు. అనంతరం రగామంలోని కొమ్మిడి లింగారెడ్డి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నీలతండా గ్రామ మాజీ సర్పంచు నునావత్ శ్రీనివాస్ కుటుంబాన్ని పరమార్శించారు. శ్రీనివాస్ కుటుంబానికి రూ.50



వేల ఆర్ధిక సహాయాన్ని అందజేశారు. ఆయా కార ్యక్రమాల్లో ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, పంజాల రామాంజనేయులుగౌడ్, గోళి నరేందర్‌రెడ్డి, చెరుకు అచ్చయ్యగౌడ్, గూడూరు మహిపాల్‌రెడ్డి, దండెం ప్రభాకర్, బద్దం వాసుదేవరెడ్డి, రాజేందర్ నాయక్, బస్వారెడ్డి తదితరులున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత

*చండూరు రూరల్,6ఆగష్టు,ప్రభాతవార్త:*



అక్రమంగా తరలిస్తున్న 12 క్వింటాళ్ల పిడిఎస్ రైస్‌ను మంగళవారం స్థానిక పోలీసులు పట్టుకున్నారు. గుండ్రపల్లి గ్రామానికి చెందిన మహేశ్వరం వెంకన్న తన టాటా ఏసి వాహనంలో 12 క్వింటాళ్ల (24 బస్తాలు) తీసుకెళుతుండగా చండూరు పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఆర్ధిక సహాయం అందజేత

*బీబీనగర్, ఆగస్టు 6 ప్రభాతవార్త*

బీబీనగర్ మండలం అన్నంపట్ల గ్రామానికి చెందిన ఊట్ల ధనమ్మ ఇటీవల మృతి చెందారు. ఆమె మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన మండల రైతు మండలి కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు తనవంతు సహాయంగా సమకూర్చిన రూ.10 వేల నగదును మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్వతం కృష్ణ, పర్వతం పెద్ద శ్రీశైలం, కసాగోని ఆంజ నేయులు, దాసరి నర్సింహా, ఊట్ల మైసయ్య, చాట్ల శంకరయ్య, మీసాల బంగారి తదితరులున్నారు.



# సమస్యలు పరిష్కరించాలని ధర్నా

**నడిగూడెం,ఆగష్టు06,(ప్రభాతవార్త) :**

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఎంపీడీవో సయ్యద్ఇమామ్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామ పంచాయతీ సిబ్బంది పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని సర్వీసును క్రమబద్ధీకరించాలని, వేతనాలకు ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలని మండల సీఐటీయూ అధ్యక్షుడు మల్లెల వెంకన్న కోరారు. పీఆర్సీ పరిధిలోకి గ్రామ పంచాయతీ సిబ్బందిని తీసుకురావాలని జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని అన్నారు. కారోబార్ బిల్ కలెక్టర్‌లను సహాయ కార్య దర్శులుగా నియమించాలన్నారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన సిబ్బంది కుటుంబానికి రూ.10లక్షలు నష్టపరిహారం చెల్లించా లన్నారు. సమస్యల పరిష్కారానికై ఆగష్టు 8న రాష్ట్ర వ్యాప్తంగా పారిశుద్ధ్యంతో పాటు అత్యవసర సేవలు అయిన విద్యుత్, మంచినీటి



సరఫరా బంద్ పేరుతో ఒక రోజు సమ్మె నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే 48 గంటలు నిరాహార దీక్ష చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీపీయం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, గ్రామపంచాయతీ వర్కర్స్ సీ.హెచ్.నాగరాజు, వెంకన్న, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




# న్యాయవాదులపై పోలీసుల దాడిని ఖండించాలి



**కోదాడ (ప్రభాతవార్త):**

న్యాయవాదులపై వరుసగా దాడులు జరగడం ఆందోళనను కలిగిస్తున్నాయని కోదాడ బార్ అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం కోర్టు ఆవరణలో జనగామలో న్యాయవాది వృత్తిలో ఉన్న దంపతులపై పోలీసులు అకారణంగా చేయి చేసుకొని దురుసుగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర బార్ అసోసియేషన్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపుమేరకు కోదాడ కోర్టు ఆవరణలో న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ.. చట్టాన్ని గౌరవించాల్సిన పోలీసులే చట్ట వ్యతిరేకంగా న్యాయాన్ని రక్షించే న్యాయవాదులపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. వెంటనే బాధ్యులైన సీఐ, ఎస్ఐని సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో గట్ల నరసింహారావు, చింతకుంట్ల రామిరెడ్డి, కోదూరు వెంకటేశ్వం రావు, దొడ్డ శ్రీధర్, హేమలత, ధనలక్ష్మి, నాగుల్ పాషా, వి.రంగారావు, వీరభద్రం, అబ్దుల్ రహీం, గోవర్ధన్, రామారావు, నయీమ్, సుల్తాన్, నాగరాజు, జాన్ పాషా, మహమ్మద్ రియాజ్, కంచర్ల శరత్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# నడిగూడెంలో గద్దర్ వర్ధంతి

**నడిగూడెం,ఆగష్టు06,(ప్రభాతవార్త) :**



మండల కేంద్రమైన నడిగూడెంలో సీఐటీయూ గ్రామీణ హమాలీల సంఘం ఆధ్వర్యంలో ప్రజాయుద్ధ నౌక గద్దర్ వర్ధంతిని ఘనంగా నిర్వ హించారు. మండల సీఐటీయూ అధ్యక్షుడు మల్లెల వెంకన్న, నాయకులు గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్మికుల సంక్షేమానికై ప్రభుత్వంపై అలుపెరగని పోరాటాలు నిర్వహించిన గద్దర్ అందరి మన్ననలను పొందారని అన్నారు. ఆయన ఆశయాలను సాధించా లన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మౌలానా, మహేష్, సురేష్,వెంకన్న,ముత్యాలు, లక్ష్మయ్య, పిరయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**కోదాడ (ప్రభాతవార్త):**

తెలంగాణ జాతిపిత తెలంగాణ ఉద్యమ రథసారధి ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మంగళవారం పట్టణంలో పలు కళాశాలలో పలు సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ నందిగామ నిర్మలకుమారి ప్రొఫెసర్ జయశంకర్ సందర్భంగా కళాశాలలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా కన్వీనర్ ఎండి.మజాహర్ ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని



తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ అధ్యక్షులు షేక్ ఇమ్రాన్, మాదాల ఉపేందర్, కొక్కెర నాగేశ్వరరావు, కర్ల సుందర్ బాబు, షేక్ ఖాజా, షేక్ అబ్బు, షేక్ ఆరిఫ్, షేక్ నాసిర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్, గద్దర్‌ల ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

**కోదాడ (ప్రభాతవార్త):**



తెలంగాణ జాతిపిత కొత్తపల్లి జయశంకర్, ప్రజా యుద్ధనౌక గద్దర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సమాజ అధ్యయన వేదిక సభ్యులు పేర్కొన్నారు. మంగళవారం జయశంకర్ జయంతి, గద్దర్ ప్రథమ వర్ధంతిలను ఎంఎస్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమాజ అధ్యయన వేదిక కన్వీనర్, కో కన్వీనర్‌లు రాయపూడి చిన్ని, బంగారు నాగమణి, ఎంఎస్ కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, జివిఎన్ రెడ్డి, పి.గంగాధర్, వక్కంతుల నరసింహారావు, జూలూరి వీరభద్రం, మల్లయ్య, రాపర్తి రామనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

**నడిగూడెం,ఆగష్టు06,(ప్రభాతవార్త) :**



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, సిబ్బంది జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆయన నిర్వహించిన పాత్ర ఎనలేనిదన్నారు. ఆయన ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూడా జయశంకర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ప్రిన్సిపల్ విజయ్‌నాయక్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్‌లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**నడిగూడెం,ఆగష్టు06,ప్రభాతవార్త :**మండలంలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గోపాల్‌దాస్‌గోవింద రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఏపూరి సుధీర్, నాయకులు వీరబాబు, విజయ్, శ్రీకాంత్, శ్రీను, వంశీ, మధు, రాజా, తదితరులు ఉన్నారు.

# నేడు బీమాకు దరఖాస్తులు చేసుకోవాలి : ఏవో

**మునగాల (ప్రభాతవార్త):**

నేడు రైతు బీమాకు రైతులు దరఖాస్తులు చేసుకోవాలని ఏవో అనిల్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మునగాల మండలంలోని కొత్త పాస్ పుస్తకం పొందిన రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. జూన్ 28లోపు కొత్త పాస్ పుస్తకం పొందినవారు ఆగస్టు 7లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రెవెన్యూ పరిధిలోని ఎఈవోలకు అందించాలన్నారు. 18 సంవత్సరాల నుండి 59వ సంవత్సరంలోపు రైతులు భీమాకు అర్హులు అన్నారు.

# కళాశాల ప్రిన్సిపల్‌గా విజయ్‌నాయక్

**నడిగూడెం,ఆగష్టు06,(ప్రభాతవార్త) :**



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా డి.విజయ్‌కుమార్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందు పనిచేసిన ప్రిన్సిపల్ సోమయ్య జూలై 31న పదవి విరమణ చేశారు. హలియా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్న విజయనాయక్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. విద్యార్థుల సంఖ్య పెంచేందుకు వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు చేస్తానన్నారు. కళాశాలకు పూర్వవైభవం తెచ్చేందుకు అందరూ ఐక్యంగా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయనను లెక్చరర్‌లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్‌లు పాల్గొన్నారు.

# అమరజీవిని అగౌరపరచవద్దు

**కోదాడ (ప్రభాతవార్త):**



తెలంగాణ రాష్ట్రంలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్చి తెలుగు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన అమరజీవి పొట్టి శ్రీరాములును అగౌర పరచవద్దని పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరారు. సోమవారం రాత్రి స్థానిక కాశీనాథం ఫంక్షన్ హాల్‌లో వివిధ విభాగాల సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రిని స్థానిక సంఘ నాయకులు కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు మాశెట్టి అనంతరాములు, కోశాధికారి తెల్లాకుల వెంకటేశ్వర్లు, నాయకులు గరినె శ్రీధర్, చెన్న కేశవరావు, ఇమ్మడి రమేష్, నల్లపాటి శ్రీనివాసరావు, వంగవీటి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సుష్మా స్వరాజ్ వర్ధంతి వేడుకలు

<u>చింతపల్లి,6ఆగష్టు,ప్రభాతవార్త:</u>

చింతపల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో మాజి కేంద్ర మంత్రి, పద్మవిభూషణ్ సుష్మా స్వరాజ్ వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు మాట్లాడుతూ భారత రాజకీయ వ్యవస్థలో రాజకీయాలకు అతీతంగా అందరి మన్ననలను పొందిన నాయకులని, తెలంగాణ ఉద్యమానికి విశేషంగా సహకరించి రాష్ట్ర ఆవశ్యకతను పార్లమెంటు వేదికగా గళమెత్తి రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన చిన్నమ్మగా పేరుగాంచిన ఆ మాతృమూర్తి ఆశయ సాధనలో అందరం భాగ స్వాములం కావడం వారికి ఘనమైన నివాళులరన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుకుడపు రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ గౌడ్, ఓబిసి జిల్లా కార్యదర్శి వెన్నాం శేఖర్, బిజెవైఎం నాయకులు గొడ్డటి మధు, మండల అధ్యక్షులు కుందేళ్ల శ్రీశైలం, మండల ప్రధాన కార్యదర్శి గజ్జ అభినవ్, శివకుమార్, మోరా వెంకటరమణ, కుంభం శ్రీనివాస్‌రెడ్డి, గడ్డి మహేందర్, తుల రామకృష్ణ, రాపర్తి సతీష్, తదితరులు పాల్గొన్నారు.



## గాయపరిచిన వ్యక్తిపై కేసు నమోదు

<u>చిట్యాల రూరల్, ఆగస్టు 06, ప్రభాతవార్త:</u>

ఒకరిని కొట్టి గాయపరిచిన వ్యక్తిపై కేసునమోదు చేసినట్లు చిట్యాల ఎస్ఐ ఎన్.ధర్మ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల మండలంలోని పిట్టంపల్లి గ్రామశివారులో మెట్టు చంద్రయ్యకు చెందిన వ్యవసాయ పొలంలో గొర్రెలు మేస్తుండటాన్ని గమనించిన ఆయన వెళ్ళి చూడగా అక్కడ అదే గ్రామానికి చెందిన మెట్టు సైదులు ఉన్నాడు. గొర్రెలు ఎవరివని సైదులును చంద్రయ్య అడగగా తనవేనని చెప్పాడు. తన పొలంలో గొర్రెలను ఎందుకు మేపుతున్నావని, తన అనుమతి లేకుండా ఎలా మేపుతావని ప్రశ్నించాడు. దీంతో సైదులు దుర్భాషలాడుతూ కర్రతో చంద్రయ్యను కొట్టడంతో గాయాలయ్యాయి. దీంతో చంద్రయ్య ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## వినికిడి లోపంతో బాధపడుతున్న బాలుడి చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే ఆర్థిక చేయూత

<u>సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త</u>

వినికిడి సమస్యతో బాదపడుతున్న బాలుడికి చికిత్స కోసం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మరోసారి దాతృత్వం చాటుకున్నాడు. మండలంలోని వావిళ్లపల్లి గ్రామానికి చెందిన జక్కర్తి వరుణ్ వినికిడి సమస్యతో బాదపడుతున్నాడు. బాలుడికి పూర్తి చికిత్స కోసం రూ.5 లక్షలు అవసరం కాగా ఎల్ఓసి కింద రూ.5 లక్షలు మంజూరు చేశారు. కాగా నిధులు మంజూరు చేయడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి జ్వాల ఆచార్య జయశంకర్

<u>నార్కట్‌పల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త</u>



తెలంగాణ ప్రజలకు ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను, నీరు, నిధులు , ఉద్యోగాలు ఎంత అవసరమో అన్న విషయాలను నిరంతరం ప్రజల్లో , ఉద్యమకారుల్లో వివరిస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జవితాన్నే అంకితం చేసిన తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ఆచార్య జయశంకర్ అని మహాత్మా గాంధి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి అన్నారు. మంగళవారం విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొ॥ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి ఉత్స వాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆద్యంతం శ్రమ, ఆత్మవిశ్వాసం, త్యాగాలు, పెరాటాలతో నిండిని ఆయన జీవితం నేటి యువతరానికి స్ఫూర్త దాయకమని కొనియాడారు. కార్యక్రమంలో ఓఎస్‌డిటు విసి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా॥మద్దిలేటి, ప్రొగ్రాం ఆఫీసర్లు డా॥వగ్గు సైదులు, డా॥ ఆనంద్ తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 15 రోజులకు చేరిన బార్ అసోసియేషన్ ప్రతినిధుల దీక్షలు

<u>చౌటుప్పల్, ఆగస్టు 6 ప్రభాతవార్త</u>



చౌటుప్పల్‌లో సీనియర్ జడ్జీ కోర్టును ఏర్పాటు చేయాలని, జిఓ నెం. 50ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బార్ అసోసియేషన్ ఆద్వర్యంలో కోర్టు ముందు నిర్వహిస్తున్న నిరసనలు మంగళవారం నాటికి 15వ రోజుకు చేరాయి. దీక్షల సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గత 15 రోజులుగా కోర్టు ముందు శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తున్నామని, ప్రభుత్వ అధికారులు వెంటనే స ్పందించి కోర్టును మంజూరు చేయాలని, అదే విధంగా జిఓ 50ని రద్దు చేయానలి కోరారు. లేని పక్షంలో చౌటుప్పల్ జ్యూడిషిర్‌ను యధా విధిగా భువనగిరిలో కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం బార్ కౌన్సిల్ హాల్‌లో జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్, సహాయ కార్యదర్శి జెల్లా రమేష్, కోశాధికారి మహిపాల్‌రెడ్డి, జక్కర్తి శేఖర్, ముత్యాల సత్తిరెడ్డి, బాల్యం వెంకటాచలపతి, కానుగు వెంటకయ్య, బడుగు శ్రీకాంత్, పాల పరమేష్, రవీందర్, ఎండి.ఖయ్యూం పాషా, డి.శ్రీశైలం, రాఘవేంద్ర, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్టు షాపులను నిర్వహిస్తే కఠిన చర్యలు : ఎస్ఐ జగన్

<u>సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త</u>



సంస్థాన్ నారాయణపురం మండలంలో బెల్టు షాపులను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ జగన్ హెచ్చరించారు. మండలంలో బెల్టు షాపులను నిర్వహిస్తున్న నిర్వాహకులకు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎవ్వరైనా బెల్టు షాపు నిర్వహిస్తున్నట్లు తమకు సమాచారం అందితే వెంటనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బెల్టు షాపులను నిర్వహించిన వారిపై కేసులు నమొదు చేసిన సమయాల్లో ఎవ్వరూ వారి పక్షాన స్టేషన్‌కు రావద్దని ఆయన కోరారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

<u>కట్టంగూర్, ఆగస్టు 6,ప్రభాతవార్త</u>

చికిత్సపొందుతూ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలో జరిగింది. ఇందుకు సంబంధించి కట్టంగూర్ పోలీసులు అందించిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలంలోని అంజిపురంనకు చెందిన అనుములపూరి బిక్షం(55) అనే వ్యక్తి కట్టంగూర్ మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో ఓ వ్యక్తి డబ్బులు ఇవ్వాల్సివుండగా వస్తుండగా ఈనెల 3వ తేదీన తన టివిఎస్ వాహనాన్ని అజాగ్రత్తగా నడపడటంతో పిట్టంపల్లి శివారులో బోల్తాపడగా తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్సనిమిత్తం హైద్రాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతిచెందినట్లు తెలిపారు. ఈమేరకు మృతుని భార్య అనుముల పూలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ వై.రామలింగయ్య తెలిపారు.

## మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

<u>కొండమల్లేపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త:</u>



మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ అని కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రభుత ్వం చేపట్టి ్న స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఆమె వివిధ శాఖ అధికారులు, గ్రామ ప్రజలతో కలిసి స్థానిక బస్టాండ్‌లో మొక్కలు నాటారు. ఆశావర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామాలల్లో ప్రతి ఇంటికి వెళ్లి చెత్తను సేకరించి చెత్త బండ్లలో వేసి శానిటేషన్‌ను నిర్వహించారు. కోల్‌ముంతల్ పహాడ్ గ్రామంలో గ్రామపంచాయతీ సిబ ్బంది ఓహెచ్‌ఆర్ఎస్ ట్యాంక్‌ను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ నాయకుడు పసునూరి యుగేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురంలో ఉచిత వైద్య శిబిరం

<u>సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త</u>



ఉచిత మెగా వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ జగన్ అన్నారు. నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో శ్రీ శంకరానంద స్వామిజీ, రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మంగళవారం ఎస్ఐ జగన్ ప్రారంభించారు. ఈ సందర్బంగా సాదారణ, సీజనల్‌గా వచ్చే వ్యాధులపై చికిత్సలు చేసి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫంక్షన్ హాల్ నిర్వాహకులు చిలువేరు అంజయ్య, సికిలమెట్ల నరేష్, నర్సింగ్‌రావు, ఆస్పత్రి వైద్యులు శివ, రాంజీ, శ్రీదేవి, శ్రీవేని, సుమల, నవీషా, అఖిల్, రాదేశ్యాం, విష్ణు కిషోర్, పిఆర్ఓ ఎస్.సతీష్, వాలాంటీర్లు శశికాంత్, సతీష్, వెంకటేశం, పవన్, గాలయ్య, భాను, నాగరాజు, మల్లేశం, సాయి, మహేష్, జంగయ్య తదితరులున్నారు.

## అజయ్‌కుమార్‌ను సన్మానించిన ఎమ్మెల్యే వీరేశం

**కట్టంగూర్, ఆగస్టు 6,ప్రభాతవార్త** ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్స్ ఫలితాల్లో ఎఈఈ ఉద్యోగం సంపాదించిన గంజి అజయ్‌కుమార్‌ను మంగళవారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఉద్యోగంలో మంచిగా పనిచేస్తూ మంచి ఉన్నతిని పొందాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటిసి మాద యాదగిరి, మాజీ ఎంపిటిసి ఐతగోని ఝాన్సీనర్సింహగౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి శివ, గోశిక అంజన్‌కుమార్, మర్రి రాజరత్నం, బుచ్చాల వెంకన్న, ఐతగోని సైదులుగౌడ్, శ్రీకాంత్, ముశం ఉమేష్‌కుమార్, మాద సైదులు తదితరులు పాల్గొన్నారు.



## ఈవో డాకునాయక్‌ను సన్మానించిన వెంకట్రామ్

<u>కొండమల్లేపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త:</u>

కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన ఆర్‌వీఆర్ఎమ్ ఇంజనీర్, ప్లానర్ ఆర్.వెంకట్రామ్ కొండమల్లేపల్లికి నూతనంగా వచ్చిన గ్రామపంచాయతీ ఈవోను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రమావత్ రాజు, రతన్, గ్రామ పంచాయతీ సిబ్బంది సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలు

<u>చండూరు,6ఆగష్టు,ప్రభాతవార్త:</u>

తల్లిపాల వారోత్సవాలలో భాగంగా చండూరు పట్టణంలో గల అంగన్వాడీ 1,2,6,4,8 కేంద్రాలోల ఘనంగా తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లులు శిశువు పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించాలని,దానివల్ల బిడ్డకు రోగనిరోధక శక్తి,జ్ఞాపకశక్తి పెరుగుతుందని ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే తాపించాలన్నారు. ఏ ఇతర డబ్బాపాలు తాపవద్దని సూచించారు.తల్లిపాలతో బిడ్డకు సరైన పోషక విలువలు అంది వారి పెరుగుదలకు దోహదపడతాయని,బిడ్డ పోషణ



స్థితిగతులు మెరుగు పడతాయని, తప్పనిసరిగా బిడ్డకు తల్లిపాలుమాత్రమే తాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సునీత, కేదారి,జగదీశ్వరి,సునీత,ఆయాలు మునీషా, సంధ్య,సరస్వతి,విబికెలు పుష్పలత,విక్టోరియా ,ఆశ దుర్గ,తదితరులు పాల్గొన్నారు.




## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

<u>మునుగోడు,6ఆగష్టు,ప్రభాతవార్త:</u>



చీకటిమామిడి గ్రామానికి చెందిన జీడిమడ్ల యాదయ్యకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరు అయిన 45 వేల రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం క్యాంపు కార్యాలయంలో మండల పార్టీ భీమనపల్లి సైదులు ఆధ్వర్యంలో లబ్దిదారునికి అందజేశారు.ఈ కార్యక్రమంలో చీకటిమామిడి గ్రామ మాజి సర్పంచ్ పాలకూరి యాదయ్య, పొలగొని ప్రకాష్‌గౌడ్,జాల వెంకన్నయాదవ్, మాదగొని రాజేష్ గౌడ్,గోపాగోని పాపయ్య,తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు





..ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

<u>నాంపల్లి,6ఆగష్టు,ప్రభాతవార్త:</u>

మునుగోడు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.మంగళవారం నాంపల్లి మండల పరిధిలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ హైస్కూల్లో మొక్కలు నాటారు.అనంతరం మాట్లాడుతూ చెట్లను పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.పాఠశాలలో ఉన్న సమస్యలను వారంరోజుల్లో పరిష్కరిస్తామన్నారు.పాఠశాలలకు నూతన భవనాలు నిర్మిస్తామని విద్యార్థులు కష్టపడి చదువుకోవాలన్నారు.ప్రభుత్వం విద్యకు ప్రాముఖ్యత ఇస్తుందని తెలిపారు.అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.గద్దర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.గ్రామాలలో బెల్టు షాపులను నిర్మూలించాలని పోలీసులను ఆదేశించారు.ముష్టిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సబ్‌స్టేషన్‌ను ప్రారంభించారు.రేఖ్య తండా గ్రామపంచాయతీ నూతనభవనాన్ని ప్రారంభించారు.వివిధ గ్రామాలకు రోడ్డుపనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి తహసీల్దార్ దేవసింగ్,ఎంపిడివో స్వర్ణకుమారి,కెజిబివి ప్రిన్సిపాల్ విజయశ్రీ,మాజి జెడ్పీటిసి ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి,కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్‌రెడ్డి,మాజి ఎంపిపి పూల వెంకటయ్య, ఎరెడ్ల రఘుపతిరెడ్డి, గజ్జల శివారెడ్డి,శీలం జగన్‌మోహన్‌రెడ్డి,పెద్దిరెడ్డి రాజు,మేకల రమేష్ ముదిరాజ్, గఫార్,పానుగంటి వెంకటయ్య, కామిశెట్టి చత్రపతి,గాదెపాక నాగరాజు,బట్టు జగన్,రమేష్ యాదవ్,నారోజు సైదాచారి, బొల్లంపల్లి విష్ణుమూర్తి,సురేందర్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## చండూరు ఎస్ఐగా ఎన్.వెంకన్న

<u>చండూరు,6ఆగష్టు,ప్రభాతవార్త:</u>



చండూరు ఎస్ఐగా ఎన్.వెంకన్న మంగళవారం చండూరు పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టారు. సూర్యాపేట సిసిఎస్ నుండి బదిలీపై చండూరు పిఎస్‌కు వచ్చారు.ఇక్కడ పని చేసిన ఎస్ఐ ఉప్పు సురేష్ బదిలీపై నల్లగొండ వన్‌టౌన్ పిఎస్‌కు వెళ్లారు.ఎస్ఐ వెంకన్న మాట్లాడుతూ మండలంలోని ప్రజల శాంతి భద్రతలు కాపాడుతానన్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు

...యువతే మన దేశ భవిష్యత్తు

..డిఎస్పీ శివరాంరెడ్డి

**చండూరు,6ఆగష్టు,ప్రభాతవార్త:** డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు పోలీస్‌శాఖ రంగం సిద్ధం చేసింది.నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశాలమేరకు మాదక ద్రవ్య రహిత జిల్లాయే లక్ష్యంగా మిషన్ పరివర్తన కార్యక్రమం ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.ఇందులో భాగంగా మంగళవారం డిఎస్పీ శివరాంరెడ్డి మంగళవారం చండూరులోని గాంధీజి విద్యాసంస్థలలో హైస్కూల్ విద్యార్థుకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి మాట్లాడారు.యువత గంజాయి,డ్రగ్స్‌వంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని,వాటివల్ల భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోలేమని డిఎస్పీ అన్నారు.మిషన్ పరివర్తన్ ద్వారా మాదక ద్రవ్యాలు సేవిస్తున్న వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని,వారిలో మార్పు రాకపోయినట్లుయితే కఠిన జైలు శిక్ష ఉంటుందని తెలిపారు.గంజాయి సేవించినవారిని గుర్తించేందకు ప్రత్యేక కిట్లు ప్రతి పోలీస్ స్టేషన్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.గంజాయి అవశేషాలు 6 నెలలవరకు శరీరంలో ఉంటాయని,వాటిని సేవించి దొరికినవారికి ఒకటి రెండు సార్లు కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని, మూడవసారి దొరికితే శిక్షపడేలా పోలీసులు చర్యలు తీసుకుంటారన్నారు.విద్యార్థులు, యువత వాటికి దూరంగా ఉండాలని,మాదక ద్రవ్యాలకు బానిసలు కావద్దన్నారు.సిఐ



వెంకటయ్య మట్లాడుతూ యుక్త వయసు అనేది జీవితంలో ముఖ్యమైనది ఈ ప్రాయంలో భవిష్యత్తుకు పునాదులు వేసకుని అనుకున్న లక్ష్మాలను చేరుకోవాలని,ఈ సమయంలో పెడదోవపట్టవద్దని,భవిష్యత్తు అంధకారం చేసుకోవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐ వెంకటయ్య, ట్రస్మాజిల్లా అధ్యక్షుడు,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి,పులిపాటి రాధిక, కృష్ణయ్య,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

<u>చింతపల్లి,6ఆగష్టు,ప్రభాతవార్త:</u>



మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణి కార్యక్రమంలో దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ హాజరై 109మంది లబ్దిదారులకు 39లక్షల విలువగల సింఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం అందజేశారు.తీదేడు గ్రామంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం దేనియా తండా గ్రామానికి చెందిన రమావత్ పీత్యా నాయక్ మరణించిన విషయం తెలుసుకుని వారి స్వగృహంలో మృతుడి భౌతిక కాయానికి నివాళులర్పించి, మృతుని కుటంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగిరేకుల నాగభూషణం,మాజి ఎంపిపి కొండూరు భవాని పవన్ కుమార్,మాజి సర్పంచ్ ముచ్చర్ల గిరి, సీనియర్ నాయకులు సంజీవరెడ్డి,ఎరుకల వెంకటయ్య గౌడ్, హరినాయక్, యాదిగౌడ్, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, మాజి సర్పంచ్ జితేందర్‌రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, వెంకటనర్సింహారెడ్డి,ఎంపిటిసి సదానందం, కోఆప్షన్ జహంగీర్, రియాజ్ ,కాసారపు శ్రీనివాస్,నర్సింహ, అంగిరేకుల గోవర్ధన్, ఉజ్జిని నరేందర్‌రావు, గోవింద్ రవి, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెవైఎం మండల అధ్యక్షునిగా కుందేళ్ల శ్రీశైలం

**చింతపల్లి,6ఆగష్టు,ప్రభాతవార్త:** బిజెవైఎం మండల అధ్యక్షునిగా కుందేళ్ల శ్రీశైలం,మండల ప్రధాన కార్యదర్శిగా గజ్జె అభినవ్ నియమితులుకాగా, నియామక పత్రాన్ని బిజెపి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ యువ మోర్చా పూర్తి కమిటి వేసుకుని యువకులను మండలంలో ఒక తాటిమీదికి తెచ్చి పార్టీ ఇచ్చే కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. నిరుద్యోగుల,యువకుల సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, సీనియర్ నాయకులు కుకుడపు రామకృష్ణ,ఓబిసి జిల్లా కార్యదర్శి వెన్నాం శేఖర్,యువమోర్చా జిల్లా నాయకులు గొడ్డటి మధు,



మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ గౌడ్, బూతు అధ్యక్షులు ,మోరా వెంకటరమణ,రాపర్తి సతీష్,కుంభం శ్రీనివాస్‌రెడ్డి,తుల రామకృష్ణ,గడ్డి మహేందర్‌తదితరులు పాల్గొన్నారు.

# డిండి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేయాలి

**చిట్యాల, ఆగస్టు06, ప్రభాతవార్త:**

డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్‌ను ఆమోదించి, తగిన నిధులు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈనెల 9వ తేదిన నల్లగొండలో జరిపే సదస్సును జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డిలు విజ్ఞప్తి చేశారు. చిట్యాల మంగళవారం సిపిఎం మండల జనరల్ బాడీ సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. జీవోఎంఎస్ నెం.107 ద్వారా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో అంతర్భాగంగా ఉన్న డిండి ఎత్తిపోతల పథకంతో దేవరకొండ మునుగోడు, నకిరేకల్‌నియోజకవర్గాల్లోని వివిధ గ్రామాల్లో సాగునీటి సమస్య తీరుతుందన్నారు. చిట్యాల మండల పరిధిలోని బొంగోనిచెర్వు, చిన్న కాపర్తి, నేరడ, ఉరుమడ్ల, పేరేపల్లి, పిట్టంపల్లి, పెద్దకాపర్తి, వెంకటాపురం, గ్రామాలలో నీటి పారుదల సౌకర్యం ఉంటుందని చెప్పారు. పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టుల సాధన కోసం జరిపే ఈ సదస్సుకు చిట్యాల మండలం నుండి అధిక సంఖ్యలో రైతులు మహిళలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



కత్తుల లింగస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం, జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, మల్లం మహేష్, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, పామనుగుళ్ళ అచ్చాలు, మెట్ట నర్సింహ, ఐతరాజు నర్సింహ, లడే రాములు, బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, నెలికంటి నర్సింహ, నకిరేకంటి రాములు, మాదగోని వెంకన్న, పంది నరేష్, ఐతరాజు యాదయ్య, శంభయ్య, దేశబోయిన నర్సింహ, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



**నకిరేకల్ 06 ప్రభాతవార్త**

భాషా ప్రయుక్త రాష్ట్రాల పేరుతో బలవంతంగా ఆంధ్రప్రదేశ్‌లో కలిసి అన్ని రంగాల్లో వెనకబాటుకు గురైన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడితేనే అభివృద్ధి సాధ్యమని తెలంగాణ రాష్ట్ర కల సాకారానికి ఐక్య రాజకీయ సంఘటన అవసరమని రాష్ట్ర సిద్ధి కోసం అన్ని రాజకీయ పార్టీలను ఏకతాటిపై తెచ్చి ఉద్యమ శక్తులకు బావజాల పునాది వేసిన మహోన్నతుడు ప్రొఫెర్ కొత్తపల్లి జయశంకర్ అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అన్నారు. మంగళవారం కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య మాట్లాడుతూ ఆచార్య జయశంకర్ స్థానిక చైతన్యానికి పెట్టిన పేరని విద్యార్థి దశ నుంచే తెలంగాణ భావన నింపుకున్న ఉద్యమకారుడని ఆచార్యుడిగా, ఉప కులపతిగా, కేంద్ర ప్రణాళిక సంఘ సభ్యుడిగా జయశంకర్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ హబీబ్, అధ్యాపకులు నాగు, ప్రవీణ్‌రెడ్డి, శ్రీనివాస్, హరిత, శ్రీనివాసచారి, శంకర్, నర్సింహచారి, శివశంకర్, శ్రీను, ఉపేందర్, సతీష్, కార్యాలయ సిబ్బంది వెంకన్న, సయ్యద్, కార్తిక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్రం సహాయం చేయాలి

**నకిరేకల్ 06 ప్రభాతవార్త**

కేరళ రాష్ట్రం వయనాడులో కొండ చరియలు కూలి వరదలలో మరణించిన సంఘటన జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్రం సహాయం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందాల ప్రమీల కోరారు. మంగళవారం సిపిఎం కేంద్ర కమిటీ పిలుపు మేరకు నకిరేకల్ పట్టణంలో కేరళ వయనాడు బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 350 మంది మరణించడం వేలాది మంది క్షతగాత్రులు కావడం విచారకరమని అన్నారు. క్షతగాత్రులను రక్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బలగాలు కృషి చేస్తున్నాయని అన్నారు. ప్రాణ నష్టం ఆస్తి నష్టం సర్వం కోల్పోయిన ఆ కుటుంబాలను ఆదుకోవాల్సిన మానవత్వం కలిగిన ప్రతి వ్యక్తిపై ఉందని



అన్నారు. నకిరేకల్ పట్టణంలో అనేకమంది మానవత్వంతో విరాళాలు అందించిన వారందరికి సిపిఎం పార్టీ తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, టౌన్ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి మర్రి వెంకటయ్య, టౌన్ కౌంట్ సభ్యుడు చాకుంట్ల నరసింహ, చెన్నబోయిన నాగమణి, బహురోజు ఇందిరా, కృష్ణ, గింజల లక్ష్మి, గురుజ స్వరూప, గుడుగుండ్ల బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిక

**చిట్యాల, ఆగస్టు06, ప్రభాతవార్త:**



చిట్యాల మున్సిపాలిటీలోని 11వ వార్డు చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కల్లూరి నర్సిరెడ్డి, పాశం నవీన్‌రెడ్డి, పోకూరు జగన్, ఎండి యాసిన్, నరేష్, ఎద్దు శేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, జానీ రమేష్, వినోద్, సన్నీలు ఉన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, పార్టీ నాయకులు ఏర్పుల పరమేష్, బొబ్బల రామిరెడ్డి, రెమిడాల మధు, శ్రీకాంత్ చారి తదితరులు ఉన్నారు.

# లారీ లోడింగ్ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

**చిట్యాల, ఆగస్టు06, ప్రభాతవార్త:**

చిట్యాల లారీ అసోసియేషన్ సభ్యులు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లారీ లోడ్ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే లారీ ఓనర్ల లోడింగ్ సమస్యలను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్‌బిక్షం రెడ్డి, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, బొడ్డుపల్లి లింగయ్య, పంతంగి శ్రీనివాస్, మైల రాములు, గడ్డం సత్తిరెడ్డి, బొమ్మగాని శంకర్, రావుల మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.






# ముత్యాలమ్మ గుడి నూతన చైర్మెన్‌గా గంగాధరి యోగానందం

**నకిరేకల్ 06 ప్రభాతవార్త**



నకిరేకల్ పట్టణంలోని ముత్యాలమ్మ తల్లి గుడి నూతన చైర్మెన్‌గా గంగాధరి యోగానందం ఎన్నికయ్యారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో పాలకవర్గం, వివిధ సంఘాల పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన చైర్మెన్ మాట్లాడుతూ ఈ నెల 15న బోనాల పండుగను నిర్వహించాలని ఆమోదించినట్లు తెలిపారు. ప్రజలు బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, వైస్ చైర్మెన్ మురారిశెట్టి ఉమారాణి, కౌన్సిలర్లు, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కు ఘన నివాళులు

**కేతేపల్లి, ఆగస్టు 06, ప్రభాతవార్త:**



కేతేపల్లి మండలం కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించి అనంతరం కేతేపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 48 కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు.

# బిక్షం గౌడ్‌ను పరామర్శించిన దైద రవీందర్

**చిట్యాల రూరల్, ఆగస్టు 06, ప్రభాతవార్త:**



చిట్యాల మండలంలోని తాళ్ళవెల్లంల గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు గతకొంతకాలంగా అనారోగ్యానికి గురయ్యాడు. మంగళవారం ఆపార్టీ రాష్ట్ర నాయకుడు దైద రవీందర్ ఆయనను పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహాలు పాటిస్తూ పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం చికిత్స నిమిత్తం ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి పామనగుళ్ల అంజయ్య, నాయకులు జోగు చంద్రమౌళి, తానేరు బిక్షం, పాలకూరి అంజయ్య, ఏర్పుల వినోద్, నకిరేకంటి రాజు, సంకోజ్ సాయిచరణ్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ సార్‌కు ఘన నివాళులు

**చిట్యాల, ఆగస్టు06, ప్రభాతవార్త:**



తెలంగాణ ఉద్యమకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఎంపిడివో జయలక్ష్మి జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ఒక వరం

మొదటి పేజి తరువాయి

సందర్శించిన ఆయన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మౌలిక వసతుల కోసం రూ.కోటి, జూనియర్ కళాశాలలో నూతన తరగతుల కోసం రూ.కోటి అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వ కళాశాలలో చదువు కునే పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేయాలని అధ్యాపకులు, విద్యార్థులతో జరిగిన సమీక్ష సమావేశంలో అన్నారు. తన హయాంలో మంజూరు చేసిన డిగ్రీ కళాశాలలో 450 మంది విద్యార్థులు చదువు తుండటం సంతోషకరమని, అడ్మిషన్లు పెరిగేలా కృషి చేయాలని అధ్యాపకులను, ప్రిన్సిపాల్‌ను కోరారు. కళాశాలలో కంప్యూటర్ల కోసం రూ.5 లక్షలను వారంరోజుల్లో మంజూరు చేసి అందుబాటులోకి తెస్తానన్నారు. డిగ్రీలో మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులను కోరుతూ మొదటి ర్యాంక్ తెచ్చుకున్న వారికి గోల్డ్ మెడల్ తన చేతులమీదుగా అందజేస్తానని అన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదువుకొని అనుకున్న లక్ష్యాలను సాధించాలని కోరారు. అనంతరం పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంపులో నిర్మించనున్న మినీ స్టేడియం స్థలాన్ని పరిశీలించి 3వ వార్డులో రూ.3 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్య క్రమం నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ఇంఛార్జ్ ప్రిన్సిపాల ప్రియాంక, జూనియర్ కళాశాల ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, మున్సిపల్ కమీ షనర్ శ్రీనివాసరెడ్డి, ఆర్అండ్‌బి ఈఈ కాజన్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి, ఏరియా ఆస ్పత్రి సూపరిండెంట్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డిసిహెచ్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో శ్రీనివాసులు, అధ్యాపకులు, వైద్యసిబ్బంది, మున్సిపల్ అధికారులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





## జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

జిల్లా పోలీస్ కార్యాలయం జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశాల మేరకు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా అడిషనల్ ఎస్పీ రాములునాయక్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త, జాతిపిత, పోరాట యోధుడు, సామాజిక కార్యకర్త తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం, నీళ్లు, నిధులు, నియమకాలు, వనరులు, తెలంగాణ భాష-యాస-సంస్కృతి-చరిత్రలపై దాడి జరిగిన విధానాన్ని వివరించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు అహర్నిషలు కృషి చేశాడని అన్నారు. రాష్ట్ర సాధన కొరకు తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ శ్రీనివాస్, ఏఓ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ రిజిస్ట్రేషన్‌లపై బిగుస్తున్న ఉచ్చు

మొదటి పేజి తరువాయి

చేస్తూ అనధికాలంలోనే అవే భూములను నాలా కన్వర్షన్ చేస్తూ ఏకంగా సబ్ రిజిష్టర్ కార్యాలయాలలో దర్జాగా ఫ్లాట్‌లుగా రిజిస్ట్రేషన్‌లు కొనసాగుతూనే ఉన్నాయి. కాగా .. గజాలుగా ఫ్లాట్‌ల రిజిస్ట్రేషన్‌లు కొనసాగుతున్నాయంటే సదరు వెంచర్‌లో మౌళిక సదుపాయాలు ఉన్నట్లుగానే ఫ్లాట్‌లు కొనుగోలు చేసే అమాయక ప్రజలు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా .. నిషేధిత జాబితాలో ఉన్న ప్రభుత్వ భూములను సైతం కొంతమంది సబ్ రిజిష్టర్‌లు గుట్టుచప్పుడు నిబంధనలను నీళ్ల వదిలి పట్టాల మార్పిడి చేస్తున్న సంఘటనలపై ఇటీవల రాష్ట్ర రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్ళాయి. ఇదే విషయంపై కూపీ లాగేందుకు అంతర్గత విచారణ జరిపించేందుకు ఆ శాఖ ఉన్నతాధికారులు సమాయత్తం అయినట్లు తెలుస్తుంది. ప్రధానంగా యాదగిరిగుట్ట, మోత్కూరు, ఆలేరు, భువనగిరి మండల కేంద్రాల్లో ప్రభుత్వ చెరువు శిఖం భూములను సైతం దర్జాగా రిజిస్ట్రేషన్ చేసిన సంఘటనలు సైతం ఉన్నాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. నిషేధిత భూములకు సమీపంలోనే కొన్ని భూములు పట్టా భూములుగా వీటిని సాకుగా చూపుతూ చెరువు శిఖం, కుంట శిఖం భూములను సైతం చూపుతూ అమాయక ప్రజలకు ప్లాట్‌లను అంటకట్టడంతో తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచని సుడిగుండంలో కొట్టుమిట్లాడుతున్నారు. యాదాద్రి జిల్లా పరిదిలోని ఒక మండల పరిధిలోని గ్రామంలో నిబంధనలను పూర్తిగా విస్మరించి గుంటాలుగా తహసిల్దార్ కార్యాలయాలలో సుమారుగా 200ల డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్‌లు కొనసాగడం, అనధికాలంలోనే నాలా కన్వర్షన్ పొంది దొడ్డిదారిన దర్జాగా సబ్ రిజిష్టర్ కార్యాలయంలో గజాలుగా ప్లాట్‌ల మార్పిడి జరిగిన సంఘటనలు సైతం లేకపోలేదు. ఇదిలా ఉండగా .. అధికారిక వెంచర్ల పేరిట ఫ్లాట్‌లను విక్రయిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడంతో పాటు తమ వ్యాపారాన్ని దర్జాగా కొనసాగిస్తున్నారు. దీని అంతటికి ప్రధాన కారణంగా సబ్ రిజిష్టర్ కార్యాలయంలో పనిచేసే సబ్ రిజిష్టర్‌లే. ప్రభుత్వం ఎక్కడ నిబంధనలను విస్మరించిన అక్రమార్కులపై కొరడా జలిస్తున్నా యాదాద్రి జిల్లా పరిధిలోని కొంత మంది సబ్‌రిజిష్టర్‌లు ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కుతూ నాలా కన్వర్షన్ పేపర్‌లను అడ్డంగా పెట్టుకుని ప్రభుత్వానికి చెందాల్సిన ఆదాయానికి గండి కొడుతూ నిబంధనలకు తూట్లు పొడుస్తున్న అధికారులపై ఆ శాఖ ఉన్నతాధికారులు ఏ మేరకు కొరడా జలిపిస్తారో వేచి చూడాల్సిందే.



## ప్రతి ఇంటిలో పరిశుభ్రమైన నీటిని వినియోగించుకోవాలి



హాలియా, ప్రభాతవార్త, అగస్టు 6ః

విద్యార్థులు ప్రతి ఇంటిలో నీటిని వినియోగించుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి అన్నారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళ వారం అనుముల మండల ఎంపీడీవో సుజాతతో కలిసి అనుముల మండలం రామడుగు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మొక్కలను నాటారు. ఈసందర్భంగా పరిశుభ్రమైన నీటి గురించి, శానిటేషన్ గురించి పాఠశాలలో ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతి ఇంటిలో పరిశుభ్రమైన నీటిని వినియోగించుకోవాలని తెలియజేశారు. కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు కట్ట మధుసూదన్, ఉపాధ్యాయులు మద్దెల ప్రసాద్, అంగన్‌వాడీ టీచర్ అరుణ, ఉప్పరి జీవిత, సైదులు, ఫీల్డ్ అసిస్టెంట్ అండాలు, గ్రామ పంచాయతీ సిబ్బంది రాంబాబు, కోటయ్య, మల్లేషం, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలోః హాలియా మున్సిపాలిటీలో కమీషనర్ మున్వర్ అలీ అధ్వర్యంలో స్వచ్ఛదనం-। పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు మంగళవారం మంచినీటి ట్యాంకులను క్లీన్ చేయించడం, ట్యాంక్ చుట్టు ఉన్న పరిసర ప్రాంతాలను శుభ్రం చేయించారు. అదే విధంగా పట్టణ ప్రజలకు వాటర్ హార్వేస్టింగ్ సిస్టం ద్వారా నీటి నిల్వ పద్ధతులపై అవగాహన కల్పించారు. అనంతరం అధిక వర్షాలు వల్ల జరిగే నష్టాలను ఎలా అధిగమించాలో ప్రభుత్వ స్కూల్స్, అంగన్‌వాడీ సెంటర్లలోని పిల్లలకు అవగాహన కల్పించారు. కార్య క్రమంలో మున్సిపాల్ మేనేజర్ అబ్దుల్ రషీద్, ఏఈఈ వెన్నెల్‌కుమార్, చాపల సైదులు, వార్డు అధికారులు, మున్సిపాల్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ప్రజలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను ప్రజలు వినియోగించుకోవాలి

మొదటి పేజి తరువాయి

వారం రోజుల్లో పెంట కుప్పను తీసివేయాలని ఆదేశించారు. గ్రామం మధ్యలో మురికి నీరు రోడ్డుపైన ప్రవహిస్తుండడాన్ని గమనించిన కలెక్టర్ తక్షణమే సోక్‌పీట్ల నిర్మాణాన్ని చేపట్టాలని పంచాయితీ కార్యదర్శి సాయిచరణ్ కుమార్ ఏపిఓ స్ఫూర్తిని ఆదేశించారు. అక్కడక్కడ రోడ్లపై వర్షపు నీరు నిలిచి ఉండడాన్ని గమనించిన ఆయన తక్షణమే మొరం, మట్టి వేయించి నీరు నిల్వ ఉండకుండా చూడాలని, గ్రామ ఇన్‌చార్జి అధికారి, మిషన్ భగరథ అసిస్టెంట్ ఇంజనీర్ షఫీ ఉద్దీన్‌నూ ఆదేశించారు. గ్రామంలోని కొన్ని ఇళ్లకు మిషన్ భగీరథ త్రాగునీరు రావడంలేదని ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకారాగా గ్రామం మొత్తాన్ని తిరిగి త్రాగునీటిని తనిఖీ చేయాలని త్రాగునీరు రాని ఇళ్లకు త్రాగునీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్‌ను ఆదేశించారు. దోమలు వ్యాప్తి చెందకుండా స్ప్రే చేయించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులో మాట్లాడారు. ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఉండడాన్ని గమనించిన ఆయన విద్యార్థులతో ఆచార్య జయశంకర్ జయంతి ఎందుకు జరుపుకుంటున్నామని? ఆచార్య జయశంకర్ ఎవరని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో కేవలం 15 మంది విద్యార్థులు మాత్రమే ఉండడం పట్ల విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు ఇల్లిల్లు తిరిగి తీసుకురావాలని సూచించారు. ప్రక్కనే ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసి అక్కడ పిల్లల సంఖ్య పిల్లలకు పెడుతున్న ఆహారం వివరాలను అదేవిధంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, వారికి అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను అడిగి తెలుసుకున్నారు. జులైలో ఎన్ని కాన్పులు అయనఆయయని? ఈ నెలలో ఎంత మంది కాన్పుకు ఉన్నారని ప్రక్కనే ఉన్న ఆశ కార్యకర్త ద్వారా అడిగి తెలుసుకున్నారు. గత నెల 3 ప్రసవాలు కాగా, ఈ నెలలో ఒకరు ఉన్నారని ఆశ తెలిపారు. గతనెలలో ఇద్దరు ప్రైవేట్ ఆసుపత్రికి ప్రసవానికి వెళ్లగా ఒకరు మాత్రమే ప్రభుత్వాసుపత్రికి వచ్చారని ఆశ తెలుపగా, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు సరిగా పరిక్షించరని అక్కడున్న మహిళలు ప్రభుత్వ ఆసుపత్రులపై అప నమ్మకం వెలిబ్చుగా ఇందుకు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుం ప్రభుత్వ ఆసుపత్రులలో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని గతంలో లాగా లేవని, కాన్పుల కోసం ప్రైవేట్ ఆసుపత్రికి వెళితే డబ్బులు ఖర్చుతోపాటు, ఆపరేషణ్ వల్ల ఆరోగ్యం పాడవుతుందని సాధారణ ప్రసవాలు జరిపేందుకు కృషి చేయాలని, ప్రభుత్వాసుపత్రిలో ఎలాంటి డబ్బు ఖర్చు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని అందువల్ల ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను వినియోగిఆచుకోవాలని చెప్పారు. ఉదాహరణకు 100 ప్రసవాలు జరిగితే అందులో 65 ప్రసవాలు ఆపరేషన్ల ద్వారా జరిగితే 35 మాత్రమే సాధారణ ప్రసవాలు అవుతున్నాయని ఇందుకు కారణం ఇప్పటి తరం నొప్పులు భరించలేక పోవడం, ఓపిక లేకపోవడం, తల్లిదండ్రులు సైతం పిల్లలు ఇబ్బందులు పడకూడదు అన్న ఉద్దేశంతో సిజేరియన్ చేయిస్తున్నారని పూర్వకాలంలో అన్ని సాధారణ ప్రసవాలు జరిగేవని,అలాంటిది ఇప్పుడు డబ్బులు ఖర్చుపెట్టి మరి ఆపరేషన్లు చేయి స్తున్నారని అన్నారు. వీటి సేవలను ఉపయోగించు కోవాలని ఆయన కోరారు. ఒక మహిళ తనకు కొత్తగా పెన్షన్ రాలేదని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఆగస్టు 15 తర్వాత కొత్త పెన్షన్లు వస్తాయని కలెక్టర్ తెలిపారు. గ్రామానికి బస్సు లేనందున విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుపగా 3 రోజుల్లో బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఉపాధి హీమీ పథకం కింద పనిచేసిన కూలీలకు 3 నెలలుగా కూలి రాలేదని చెప్పగా, వారికి కూలి డబ్బులు చెల్లించేవిధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లాకలెక్టర్ గొల్లగూడ - 2 రిజర్వ్ ఫారెస్ట్‌లో ఏర్పాటు చేసిన అర్బన్ పార్క్‌ను తనిఖీ చేసి అక్కడ మొక్కల పెంపకాన్ని పార్కును పరిశీలించారు. పట్టణ పార్కును మరింతగా తీర్చిదిద్దేందుకు గాను ప్రత్యేకించి గడ్డి తీయడం బెంచిలు ఏర్పాటు చేయడం, బోర్డు ఏర్పాటు, ఆర్.ఓ. ప్లాంట్ ఏర్పాటు చేయాలని అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ అధికారి వి.సుధాకర్‌రెడ్డిని ఆదేశించారు. ఇందుకు అవసరమైతే నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. కలెక్టర్ వెంట నల్గొండ ఆర్డిఓ రవి, తదితరులు ఉన్నారు.







## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి ఆగష్టు 6 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి, చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణ చార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయా చార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జయశంకర్‌సారు అశయాలు సాదిద్దాం



<u>మిర్యాలగూడ, అగస్టు 6 ప్రభాతవార్త</u>

తెలంగాణ పితామహుడు సిద్ధాంతకర్త అచార్య జయశంకర్ సార్ అశయాలు సాదిద్దామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి(బిఎల్అర్)అన్నారు. మంగళవారం జయశంకర్ 90 జయంతి పురస్కరిం చుకొని మిర్యాలగూడ కార్పెంటర్స్ యూనియన్ అధ్వర్యంలో స్థానిక జూనియర్‌కళాశాల ఎదురుగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానీయుని త్యాగాన్నిభవిష్యత్ తరాలకు అందించాలని కోరారు. పదేళ్ల బిఅర్ఎస్ పాలనలో జయశంకర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. విద్యార్థులుయువత జయశంకర్ సారు స్పూర్తితో నీళ్ల నిధులు నియామకాలు లక్ష్యం సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డి, జూలకంటి రంగారెడ్డి, డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కార్పెంటర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నాగార్జునచారి, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి, అధ్యక్షుడు కొండోజు మల్లిఖార్జునచారి, గడగోజు శేఖర్, డాక్టర్ రాజు, కౌన్సిలర్లు రవినాయక్, రుణాల్‌రెడ్డి, దేశిడి శేఖర్‌రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, రామకృష్ణ, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డినర్సి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్, పొదిల శ్రీనివాస్, ఈశ్వరాచారి, రామాచారి, లక్ష్మణాచారి, అబ్దుల్లా, కోడిరెక్కఇంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సేవలో సహకార సంఘాలు

## -డిసిసిబి డైరెక్టర్ బంటు శ్రీనివాస్



<u>మిర్యాలగూడ, అగస్టు 6 ప్రభాతవార్త</u>

రైతుల సేవలో సహకార సంఘాలు పనిచేస్తున్నాయని, అవి అందించే రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పాక్స్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్‌బంటు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక పిఎసిఎస్ కార్యాలయంలో నిర్వహించిన స్వల్పకాలిక రుణాల పంపిణీ కార్యక్రమంలో అయన మాట్లాడుతూఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీలో ాగంగా సహకార సంఘం ద్వారా స్వల్పకాలిక పంట రుణాలు పొందిన సంఘం పరిధిలో మొత్తం 652మంది రైతులకు గాను 406 మందికి రూ.3కోట్ల 68,06,930ల రుణమాఫి రాగామిగిలిన 246మందికి రూ.2,01,60,796 రావాల్సి ఉందన్నారు. వారికి త్వరలో రుణమాఫీ వర్తిస్తుందన్నారు. ప్రస్తుత అర్థిక సంవత్సరానికి గానుసహకార సంఘానికి స్వల్పకాలిక పంటరుణాల పంపిణి లక్ష్యంలో భాగంగా 35లక్షలు సిద్దంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మిర్యాలగూడ బ్రాంచ్ మేనేజర్ అలివేలు, సూపర్‌వైజర్ కరుణాకర్,సిఇఓ మచ్చా లచ్చయ్య, డైరెక్టర్లు పల్నాటి జానకిరెడ్డి, వల్లాల శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ త్యాగాన్ని భవిష్యత్ తరాలకు అందించాలి

## -మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు



<u>మిర్యాలగూడ, అగస్టు 6 ప్రభాతవార్త</u>

ప్రత్యేక రాష్ట్ర సాధన కొరకు జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని మిర్యాలగూడమాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం జయశంకర్ జయంతి సందర్భంగా స్థానిక రెడ్డికాలనీలోని బిఅర్ఎస్‌పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డితో కలిసి అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ సిద్దాంతకర్తగా తెలంగాణ ప్రజల అకాంక్ష కోసం తన జీవితకాలం రాష్ట్ర సాధన కొరకు త్యాగం చేసిన మహానీయుడని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర అవశ్యకతను ప్రపంచానికి చాటిచెప్పి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసిగొప్ప వ్యక్తి అన్నారు. అయన జీవతం నేటి యువతకు అదర్శప్రాయం, స్ఫూర్తిదాయకమన్నారు. ప్రస్తుత ప్రభుత్వం జయశంకర్ విగ్రహండాక్టర్ బిఅర్ అంబేద్కర్ విగ్రహం పక్కన పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ జిల్లా వైస్‌చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, మాజీ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బిఅర్ఎస్ నాయకులు యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, నాగార్జునాచారి,రంగారెడ్డి, మోసిన్‌అలీ, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, కరుణాకర్‌రెడ్డి, బాబయ్య, మాజీ ఎఎంసి చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్,జిల్లా రైతుబంధు మాజీ మెంబర్ చౌగాని బిక్షంగౌడ్, కౌన్సిలర్లు సాధినేని స్రవంతిశ్రీనివాస్‌రావు, కుర్రా చైతన్య, అలగడప పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, పట్టణ బిఅర్ఎస్ అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఎండి షోయబ్, పునాటి లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు

# ఉచిత వైద్య అరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## జంగా జయరాజ్



<u>మిర్యాలగూడ, అగస్టు 6 ప్రభాతవార్త</u>

ప్రజారోగ్యమే లక్ష్యంగా స్వచ్ఛంద సంస్థలు పనిచేస్తాయని, అందులో భాగంగానే నిర్వహించే ఉచిత వైద్యారోగ్య శిబిరాలనుసద్వినియోగం చేసుకోవాలని వైద్యారోగ్య శిబిరం టీమ్ లీడర్ జంగా జయరాజు అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం దొండవారిగూడెంలో ఇమ్మానియేల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు జవ్వాజి జెప్పికుమార్(పాములపాడ్) అధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య అరోగ్య శిబిరంలోసుమారు 300 మందికి డాక్టర్లు స్నేహలత,భరత్, అజయ్, మనోజ్ఞ, సంపత్‌ల అధ్వర్యంలోని వైద్య బృందం ఉచిత దంత, కంటి, హృదోగ రోగులకుఅరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట ్లాడుతూ అశ్రయం హాండ్అఫ్ హోప్ వారి సహకారంతో ట్రస్టు నిర్వహిస్తున్న సేవాకార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కుసుమ, స్వామి, సమూయేలు, నరసింహా, శిరీష, రవి, సుబ్రమణ్యం, లింగంపల్లి వెంకన్న, శ్రీను, దొండ వీరయ్య, తండ బిక్షం, వీరమల్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.




# యతిరాజపురంతండాలో ముమ్మరంగా పారిశుద్య కార్యక్రమాలు

<u>ామేళ్లచెరువు ఆగష్టు 6 ప్రభాతవార్త</u>



మండలంలోని య తిరాజపురంతండాలో మంగళవారం స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాల్లో బాగంగా తండాలోని పురవీధులన్నీ ముమ్మరంగా పారిశధ్య కార్యక్రమాలను నిర్వహించారు. వాడవాడలా పిచ్చి మొక్కలు తొలగించి మురికి కాలువలు శుభ్రం చేశారు. మంచినీటి ట్యాంకులను క్లోరినేసన్ చేయించారు. సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు ప్రజలంతా సహకరించాలని అధికారులకు పిలుపునిచా ్చరు. ఈ కార్యక్రమాలలో రాంబాబు, సైదులు, సైదావలితోపాటు గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

# జయశంకర్ సార్‌కు ఘన నివాళి

<u>త్రిపురారం,6ఆగష్టు,ప్రభాతవార్త:</u>



తెలంగాణ సిద్ధాంత కర్త, తెలంగాణ జాతిపిత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ ఆవశ్యకతను గుర్తెరిగి ఆయన చేసిన పోరాటం చేటి తెలంగాణ సమాజానికి స్ఫూర్తిదాయకమని ఇన్చార్జ్ ఎంపిడివో కున్‌రెడ్డి విజయకుమారి అన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ కోసం తన జీవితాన్ని త్యాగం చేసి తెలంగాణ తొలి మలి దశ ఉద్యమాలలో చురుకుగా పాల్గొని తెలంగాణ వెనుకబాటుతనాన్ని గణాంకాలతో సహా శాస్త్రీయంగా ప్రజా క్షేత్రంలో తన గళం వినిపించి తెలంగాణ సమాజాన్ని మేల్కొలిపిన ధీరుడన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం అశోక్‌కుమార్, ఏపివో శ్యామల, కార్యాలయ పర్యవేక్షకులు దయాకర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్, ఉపాదిహామీ కార్యాలయ సిబ్బంది, తదిత ారులునా ్నరు. అదేవిదంగా తహసీల్దార్ గాజుల ప్రమీల ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లోఎస్ఐ కె.వీరశేఖర్ ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలతోపాటు అన్ని గ్రామ పంచాయతీలలో తెలంగాణ సిద్ధాంతక కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

<u>మిర్యాలగూడ, అగస్టు 6 ప్రభాతవార్త</u>



విద్యార్థులు యువత మత్తుప దార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కలిగి వాటికి దూరంగా ఉండాలని మిర్యాలగూడ టూటౌన్ సిఐనాగార్జున అన్నారు. మిషన్ పరివర్తన్ ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక బకాల్‌వాడ ఉన్నత పాఠశాల విద్యార ్థులకుమాదకద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే సమస్యలతో పాటు సైబర్ నేరాలు, షీటీమ్, డయల్ 100ల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

పెన్‌పహాడ్,6ఆగష్టు,ప్రభాతవార్త:

తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు తోట శ్రవణ్ కుమార్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో యూనియన్ జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు.సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు.ప్రతి ఒక్క ఎలక్ట్రిషియన్ లేబర్‌కార్డు తీసుకుని ప్రభుత్వ కార్మిక సంక్షేమ పథకం ద్వారా అందే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ సందర్భంగా సభ్యులకు కార్డులను అందజేశారు.అనంతరం మండల ఇంచార్జ్ తహసీల్దార్ ధరావత్ లాలుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ ఎలక్ట్రికల్ కార్మికులు ఎదుర్కొంటున్న వివిద సమస్యలపై వినతి పత్రం అందజేశారు.ఆయన సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు మొలుగూరి నాగేంద్రబాబు, కార్యదర్శులు మండాది



నాగరాజు, పొట్టబత్తిని జానయ్య,బ్రహ్మాచారి,రాంబాబు,సంపత్,వెంకన్న, రహీం,ఉపేందర్,భార్గవ్,ప్రణీత్,ముత్తు,వినోద్,తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

పెన్‌పహాడ్,6ఆగష్టు,ప్రభాతవార్త:



మండలంలోని గ్రామాల్లో ప్రజలు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకుని ,అప్రమత్తంగా ఉండాలని ఇన్చార్జ్ డిపివో యాదగిరి, డిఎల్పీఓ నారాయణరెడ్డి అన్నారు.మంగళవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో క్లోరినేషన్ చేస్తుండగా,ఆయన పాల్గొని మాటడ్లడారు. చుట్టుపక్కల ప్రాంతాలలో దోమలు వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేసుకోవాలని,చెత్తను తొలగించుకోవాలని,మురికి తొలగించాలని స్థానిక అధికారులకు ,గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు.నీటి నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి వాటిని తొలగించాలన్నారు. క్లోరినేషన్‌పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో జె.వెంకటేశ్వర్‌రావు, ఎంపివో సంజీవయ్య, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, కారోబార్ శ్రవణ్,సిబ్బంది సైదులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతిపిత జయశంకర్ జయంతి వేడుకలు

పెన్‌పహాడ్,6ఆగష్టు,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంత కర్త జాతిపిత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ తెలంగాణ తొలిదశ ఉధ్యమకారుదు మూడు తరాల ఉధ్యమంలో పాల్గొని తన జీవితాన్ని తెలంగాణ సాధనకు అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు.ఆయన ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రంజిత్‌రెడ్డి,సూపరిండెంట్ బాణాల శ్రీనివాస్,ఎంపివో దాసరి సంజీవ,సీనియర్ అసిస్టెంట్ జి.ప్రసాద్,జూనియర్ అసిస్టెంట్ సంపత్,టిఏలు ఏకస్వామి,బుచ్చయ్య, అనూష, కంప్యూటర్ ఆపరేటర్ నాగలక్ష్మి,అటెండర్ వెంకన్న,సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సన్మానం

పెన్‌పహాడ్,6ఆగష్టు,ప్రభాతవార్త:



మండల పరిధిలోని చిన్న గారెకుంట తండా గ్రామంలో గత ఐదున్నర సంవత్సరాలుగా పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించి మండలంలోని గూడెపుకుంట తండాకు బదిలీపై వెళుతున్న గ్రామ కార్యదర్శి బచ్చలకూరి సతీష్‌కు మంగళవారం గ్రామస్తులు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు దరావత్ వెంకన్న నాయక్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని,ప్రతి ఒక్కరితో స్నేహభావంతో ఉండి, గ్రామంలోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేశారని అన్నారు.ఉద్యోగికి బదిలీలు తప్పవని ఎక్కడ ఉన్నా విధులు సక్రమంగా నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందాలని కోరారు.అనంతరం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.కార్యదర్శితో ఉన్న అనుబంధాన్ని గ్రామ ఉద్యోగులు,యువకులు,సిబ్బంది పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు,అంగన్వాడీ టీచర్స్ ,ఆశవర్కర్, సంఘబంధం సభ్యులు,గ్రామ పెద్దలు,యువకులు,ప్రజలు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారిగా భాను నాయక్

ప్రభాతవార్త, సూర్యాపేట:



సూర్యాపేట జిల్లా ఇంటర్ విద్యాధికారిగా నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.భాను నాయక్‌ను నియమిస్తూ ఇంటర్ బోర్డు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో డిఐఓగా పనిచేసిన హుజూర్నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జానపాటి కృష్ణయ్య కంటే భాను నాయక్ సీనియర్ కావడంతో జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు అప్పగిస్తూ ఇంటర్ బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది. భాను నాయక్ నల్గొండ జిల్లా చింతపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పని చేస్తూ ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన బదిలీల్లో నేరేడు జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా బదిలీపై వచ్చారు. భాను నాయక్ నియామకం పట్ల అధ్యాపకుల సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా జ్రయశంకర్ జయంతి వేడుకలు

మోటకొండూర్ ప్రభాతవార్త:




ప్రత్యేక రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు సందర్భంగా మండల కేంద్రంలో పాటు మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహాత్మ జ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి పలువురు నివాళులర్పించారు. ఎంపీడీవో ఇందిరా, మండల స్పెషల్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, ఎంపీఓ రాజశేఖర్, స్థానిక ఎస్ఐ పాండు, పోలీసు సిబ్బంది, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, గ్రామపంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

సూర్యాపేట వార్త

## ఎంపిడివోకు వినతి పత్రం

మోతె,6ఆగష్టు,ప్రభాతవార్త:



తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబందం పిలుపులో బాగంగా మంగళవారం మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ ఆధ్వర్యంలో ఎంపిడివో ఆంజనేయులుకు సమ్మె నోటీసును అందజేవారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపైన ఈ నెల 8న జరిగే ఒకరోజు సమ్మె నోటీసును ఎంపిడివోకు అందచేయడం జరిగిందని గ్రామపంచాయతీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల రవిచంద్ర తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొమ్మగాని వెంకటేశ్వర్లు,మండల ఉపాధ్యక్షులు పొడపంగి లక్ష్మినారాయణ,గౌరవ సలహాదారు పరుశురాములు సైదులు,గ్రామ పంచాయతీ కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

మోతె,6ఆగష్టు,ప్రభాతవార్త:



తెలంగాణ ఉధ్యమ నిర్మా త,ఆచార్య జయశంకర్ జయ ంతి వేడుకలను మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో ఘన ంగా నిర్వహించారు.ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ ులర్పించారు.ఈ సంద ర్భంగా తహసీల్దారన సంఘమిత్ర మాట్లాడుతూ ఆయన జీవితం నేటవి యువతకు ఆదర్శప్రాయం ,స్ఫూర్తిదాయకం అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐలు మన్సూ ర్ అలీ,నిర్మలాదేవి,రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

ప్రభాతవార్త, సూర్యాపేట:

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) బి.ఎస్.లత జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి, శ్రద్ధాంజలి గటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ సూపరిటెండెంట్స్ హేమమాలిని, శ్రీలత, పద్మారావు, జిల్లా అధికారులు డిటీడీఓ శంకర్, సీపీఓఎల్ కిషన్, డీసీడీఓ లత, శ్రీనివాసరావు, టీఎన్‌జివో జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్, నరహరి, సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

మోటకొండూర్ (ప్రభాతవార్త):

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ మల్లేష్ మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ప్రధాన రహదారిపై రాచకొండ కమిషనర్ ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై పాండు ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, యాంటీ డ్రగ్స్, డయల్ 100, మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మల్లేష్ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని అన్నారు. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. యువత గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. అలాగే సోషల్ మీడియా ప్రభావం చదువులకు అడ్డంకిగా మారిందని, వీటికి దూరంగా ఉండాలన్నారు. బాల్య వివాహాలు నేరమని తల్లిదండ్రులు బాల్య వివాహాలు చేస్తే చట్టరీత్యా చర్యలు ఉంటాయని తెలిపారు. ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, కారు నడిపేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలన్నారు. ప్రైవేట్ థర్డ్ పార్టీలోన్ యాప్‌లలో లోన్ తీసుకొని ఇబ్బందులకు గురికావద్దని సూచించారు.




మెయిన్ రోడ్డుపై ఉన్న దుకాణదారులు సెంట్రల్ లాక్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలి, వీలైనంతవరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని దొంగతనాలు నివారించేందుకు పోలీసువారికి సహకరించాలని, మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే డయల్ 100కి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది వెంకటేష్, పరశురామ్, ముత్తయ్య, స్థానికులు రామకృష్ణ, రాజు, నాగయ్య, ఉపేందర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అట్టడుగు వర్గాల ప్రజలను మేల్కొల్పిన అత్యంత ప్రభావితుడు గద్దర్

ఆలేరు (ప్రభాతవార్త):

పాటను తోటగా మార్చి అట్టాడుగు వర్గాల ప్రజలను మేలుకొలిపిన అత్యంత ప్రభావితుడు గద్దర్ ఐఎఫ్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్దన్ అన్నారు. మంగళవారం గద్దర్ ప్రథమ వర్ధంతి వేడుకలు పురస్కరించుకొని స్థానిక బస్టాండ్ ఆవరణ ముందు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్గ చైతన్యాన్ని రగిలించిదని, రాజ్యంపై పెద్ద ఎత్తున తిరుగుబాటుకు దారితీసిందని, గద్దర్ పోరాట పంథాను, ప్రజల వీరోచిత పోరాటాలను జీర్ణించుకోలేని పాలకులు గద్దర్‌పై కాల్పులు జరిపి అంతం చేయడానికి పూనుకున్నారని, తృటిలో ప్రమాదం తప్పినప్పటికీ తన శరీరంలోకి తూటాలు దూసుకుపోయినీ ఎంతో గుండె నిబ్బరంతో ప్రజా జీవితంలోనే కొనసాగాడని, గద్దర్ వర్ధంతి, జయంతి ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు



మామిడాల బిక్షపతి, కాంగ్రెసన పార్టీ జిల్లా నాయకులు తుంగ కుమార్, ప్రజా నాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్, రైతు సంఘం జిల్లా నాయకులు మొరిగాడి చంద్రశేఖర్, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లేపు అడవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

మోటకొండూర్ (ప్రభాతవార్త):




మోటకొండూర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో చేవెళ్లలో నిర్వహించిన ఎస్సీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చి ఎస్సీలను ఆదుకోవాలని కోరుతూ రాష్ట్ర బడ్జెట్‌లో ఎలాంటి నిధులు కేటాయించకపోవడాన్ని నిరాశిస్తు భారతీయ జనతా పార్టీ మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు బోడ హరికృష్ణ ఆధ్వర్యంలో సబ్ రిజిస్టర్ తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం నాయబ్ తహసిల్దార్ సురేష్‌కు వినతిపత్రం సమర్పించారు. అలాగే ఎస్సీ హాస్టల్‌ను సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బైరపాక స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్ర రవీందర్, జోరుక ఎల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి ఆలేటి నాగరాజు, మండల కోశాధికారి బాల్ల నరసింహులు, మండల సోషల్ మీడియా కన్వీనర్ శనిగారం ప్రదీప్, భూత్ అధ్యక్షులు రేగు ఉపేందర్, నాయకులు శ్రీరాములు, శ్రీనివాస్, కందుల క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి మంచినీటిని సరఫరా చేయాలి

## -రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ లోకేష్ కుమార్

భువనగిరి (ప్రభాతవార్త):

ప్రతి ఇంటికి మంచినీరు అందించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం పోచంపల్లి మండలం జలాల్ పూర్ గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లేక్ వ్యూ పార్క్, నర్సరీ, పల్లె ప్రకృతి వనాన్ని, డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. గ్రామపంచాయతీ నిర్వహిస్తున్న రిజిస్టర్‌లను పరిశీలించారు. చివరి ఇంటికి కూడా శుభ్రమైన మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలని, మంచినీటి ట్యాంకులను క్రమం తప్పకుండా నిర్ణీత సమయంలో క్లోరినేషన్ చేపట్టాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఆదాయ మార్గాలను పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.ఏ.కృష్ణన్, జిల్లా పంచాయతీ అధికారి సునంద, అధికారులు పాల్గొన్నారు.



# యాదాద్రి భువనగిరి వార్త

# జయశంకర్‌కు నివాళులు

ఆలేరు (ప్రభాతవార్త):



తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు పురస్కరించుకొని మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్ ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అనురాధ దేవి, పర్యవేక్షకులు హరితా దేవి, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ విజయ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

## -ఎండీ షానూర్ బాబా

ఆలేరు (ప్రభాతవార్త):



ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో జర్నలిస్ట్‌లకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి.షానూర్ బాబా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక రహదారి బాంగ్లాలో ఏర్పాటు చేసిన టీజేయు సమావేశంకు హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ కూడా నివాసయోగ్యకరమైనటువంటి పట్టా స్థలాలు ఇచ్చి, రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్ఠాత్మకంగా చేపట్టబోయే ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకు ఖచ్చితంగా మొదటి ప్రాధాన్యత కల్పించి, ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు శనిగరం శ్రీనివాస్, ఆలేరు పట్టణ అధ్యక్షులు చింతకింది వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గంగాదారి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

భువనగిరి (ప్రభాతవార్త):

మంగళవారం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ శివరామకృష్ణ, ఇన్చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ పార్థసింహారెడ్డి, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# వానాకాలం వ్యాధులు రాకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలి

## ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ

మేళ్లచెరువు ఆగష్టు 6 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో మంగళవారం జరిగిన స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాల్లో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పాల్గొని మాట్లాడుతూ వానాకాలంవ్యాధులు రాకుండా మండల ప్రజలంతా అన్ని జాగ్రత్తలు పాటించాలని కోరారు. స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమాల్లో పారిశుద్ధ ్యం, పరిశుభ్రత, శానిటేషన్, క్లోరి. నేషన్ కార్యక్రమాల గురించి వివరించారు. మండల ఆరోగ్యకేంద్రంలో, ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాలలో పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు. అన్ని పాఠశాలల్లో మొక ్కలు నాటారు. మంచినీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయించారు. పురవీదులు, మురికి కాలువలలో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు. వెంకటరామాపురంతండా, ఎర్రగట్టుతండా, వేపలమాదారం, వెల్లటూరు, హేమ్లతండా, కప్పలకుంటతండా, మంగలికుంటతండా, కందిబండతండా, నల్లబండగూడెం, రేవూరు, రామాపురం, యతిరాజపురంతండా, రామాంజనేయతండ గ్రామాలలో తాగు నీటి ట్యాంకులను శుభ్రం చేసి క్లోరినేషన్ చేపట్టారు. ఇంటింటికి ఇంకుడు గుంతలు తీయించారు. మంచినీరు కలుషితం కాకుండా గ్రామాలలో



స్వచ్ఛదనం, పచ్చదనం కార్య క్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో తహసిల్దార్‌జ్యోతి, మహ్మద్ అబ్దుల్ ఫరీద్, డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ ఉషారాణి, అకాశపు పవన్‌కుమార్, షేక్ మోషిన్, పందిళ్లపల్లి గురవారెడ్డి, కొత్త ఉపేందర్, కనిశెట్టి నాగేందర్, గుగులోతు నాగలక్ష్మి, తిరునగరు గోపి, షేక్ రషీద్, బండి రామకృష్ణ, కాంపాటి వెంకటేశ్వర్లు, మూనావత్ శ్రీనివాసరావు, ఒరుగంటి దీప్తి, చక్కెర రాజశేఖర్‌రెడ్డితోపాటు గ్రామపంచాయితీ సిబ ్బంది, వైద్య సిబ్బంది, ఆశా కార ్యకర్తలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# న్యాయవాద దంపతులపై దాడి నిరసిస్తూ విధుల బహిష్కరణ

హుజూర్‌నగర్‌రూరల్ ఆగష్టు 6 ప్రభాతవార్త

జనగామ జిల్లాకేంద్రంలోని టౌన్ పోలీస్‌స్టేషన్‌కు ఒక కేసు విషయంలో వెళ్లిన న్యాయవాద దంపతులైన అమృతరావు, కవితలపై అక ్కడ సిఐ తన సిబ్బందితో కలిసి దురుసుగా ప్రవర్తించి వారిపై చేయి చేసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తూ మంగళవారం హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర ్యంలో న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి న్యాయస్థానం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నా ్యయవాదులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా న్యాయవాదులపై భౌతిక దాడులు పెరిగిపోయాయని, ఒక పక్క పోలీసులు, మరోపక్క కేసులను వాదిస్తున్న వారి ప్రత ్యర్ధివర్గం వారు న్యాయవాదులపై కక్ష కట్టి మానసిక,శారీరక హింసలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక ్తం చేశారు. జనగామ సిఐ బాధ్యత కలిగిన పోలీసు అధికారిగా న్యాయవాద దంపతులకు తగిన సమాచారాన్నిఇచ్చి వారిపట్ల చట్టపరంగా మర్యాదగా ప్రవర్తించవలసిన పోలీసులు సైతం మహిళ న్యాయవాది అని కూడా చూడకుండా ఆమెపై కూడా దాడికి పాల్పడటం అత్య ంత దారుణమన్నారు. ఈ ఘటనలో పోలీస్ అధికారులపై క్రిమినల్ కేసు నమోదు చేయడంతోపాటు వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకొని విధుల నుండి సస్పె ండ్ చేయాలని న్యాయవాదులు



డిమాండ్ చేశారు. అలాగే న్యాయవాదుల రక్షణ కొరకు రక్షణ చట్టాలను తక్షణమే రూపొందించి అమలు చేయాలని వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. లేనిఎడల న్యాయవాదులు దేశవ్యాప్తంగా తమ హక్కుల సాధన కొరకు ఉద్యమించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాలువ శ్రీనివాసరావు, చనగాని యాదగిరి, కుక్కడపు బాలకృష్ణ, వట్టికూటి అంజయ్య, దూళిపాల శ్రీనివాసరావు, మద్దుల నాగేశ్వరరావు, వెంకటేష్ నాయక్, శంకర్‌నాయక్, శ్రీనునాయక్, కొట్టు సురేష్, పాలేటి శ్రీనివాసరావు, రమణారెడ్డి, చిత్రం విశ్వనాథం, సైదా హుస్సేన్, మహేష్‌నాయక్, చనగాని మహేష్, పెండెం సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# నాటకోత్సవాలను జయప్రదం చేయండి

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 6 ప్రభాతవార్త

తెలంగాణ జానపద కళాకారుల సంఘం, హుజూర్‌నగర్ రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం, హుజూర్‌నగర్ అన్నమయ్య భజన మండలి ఈనెల 23నుంచి 25 వరకు సంయుక్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ జానపద, రంగస్థల, సాంఘిక, పౌరాణిక నాటక ఉత్సవాలను జయప్రదం చేయాలని రంగస్థలం కళాకారుల సంఘంఅధ్యక్షులు దొంతగాని సత్యనారాయణ అన్నారు. ఈనెల 23, 24, 25 తేదీలలో గాంధీపార్ ్క సెంటర్‌లో నిర్వహిస్తున్న సందర్భంగా నాటకరంగ సంబరాల కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ మూడు రోజులపాటు జరిగే ఉత్సవాల్లో బాగంగా లంబాడా డ్యాన్సులు, కూచిపూడి, భరతనాట్యం, జానపద నృత్యాలు, దేవుళ్లపాటలపై ప్రత్యేక నృత్యాలు, కోయడ్యాన్సులు, మోహిని భస్మాసుర నృత్యనాటిక, యమలోకంలో భూలోక పాపులు, సాంఘిక నాటికలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో హైద్రాబాద్, విజయవాడ తదితర ప్రాంతాల కళాకారులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళా ఉత్సవాల కోశాధికారి జొన్నలగడ్డ గోవి ందు, చప్పిడి భిక్షం, ఆకుల రాము, భద్రాచలం, ఎం.శ్రీను, దొంతగాని మణిదీప్,భవాని, శ్వేత, బిందు, అఖిల, నాగరాణి, సీమ, డ్యాన్స్ మాస్టర్లు కస్తాల వీరబాబు, తుమ్మకోమ్మ అంజి తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు, ప్రభుత్వ అధికారుల తప్పులకు రైతులు బలి

గరిడేపల్లి ఆగష్టు 6 ప్రభాతవార్త

బా ్యంకు, ప్రభుత్వ అధికారులు చేసిన తప్పులకు రైతులను బలి చేయవద్దని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం గరిడేపల్లి కెనరా బ్యాంకు ముందు రైతుల ఆందోళన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రైతు రుణమాఫీకి అర్హత ఉన్న రైతులు బ్యాంకు, ప్రభుత్వ అధికారుల తప్పుల వల్ల రుణమాఫీ జరగక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ పనులు ముమ్మరంగా జరుగుతున్నా సమయంలో రైతులు బ్యాంకుల ఎదుట ఎందుకు ధరా ్న చేయవలసి వచ్చిందో ఆలోచించాలని కోరారు. మండలంలో అర్హులై ఉండి రుణమాఫీ రానీ రైతులు వందల్లో ఉన్నారని, ఈ విషయంలో అధికారులు క్షేత్రస్థాయిలో జరిగిన పొరపాట్లను సరిచేసి అర్హులైన రైతులకు రుణమాఫీ వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ధర్నాలో రైతులు కీసర చిన్నా, వెంకయ్య, పుల్లయ్య, శ్రీనివాస్,



శంభిరెడ్డి, ఆంజనేయులు,చంద్రారెడ్డి, వెంకన్న, నాగరాజు, చంద్రయ ్య, వెంకన్న, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

# ప్రొఫెసర్ జయశంకర్ సార్ అశయాలను అమలుచేయాలి

## -తహసిల్దార్ జ్యోతి

మేళ్లచెరువు ఆగష్టు 6 ప్రభాతవార్త



స్తాని తహసిల్దార్ కార్యాల యంలో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి కార్యక్రమాల్లో భాగంగా జరిగిన సభలో తహసిల్దార్ పోలేని జ్యోతి మాట్లాడుతూ జయశ ంకర్‌సార్ ఆశయాలను అమలు చేసేందుకు ప్రతి ఒక ్కరు శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు. మండల పరిషత్ కార్యాలయంలో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులరి ్పంచారు. ఈ కార్యక్రమాలలో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ, అబ్దుల్ సుభానీ, చ ంద్రకళ, మోషన్‌బాబా, సుశీల, షేక్ అబ్దుల్ రహామాన్, కనిశెట్టి శైలజ, రామిశెట్టి శ్రీనివాస్, కృష్ణ, చక్రవర్తి, కృష్ణవేణి, అశ్వని, వెంకటరామాపురం జానీ, వెంకటేశ్వర్లు, యేసోబు, ఈశ్వరమ్మ, ముత్తయ్య, కాశయ్య, కోటేశ్వరరావుతోపాటు పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పరిశుభ్రత ద్వారా మంచి ఆరోగ్యం లభిస్తుంది

ుమేళ్లచెరువు ఆగష్టు 6 ప్రభాతవార్తం



మండలంలోని నల్లబండగూడెం గ్రామంలో మంగళవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాల్లో భాగంగా జరిగిన గ్రామసభలో గ్రామపంచాయితీ కార్యదర్శి బండిరామకృష్ణ మాట్లాడ ుతూ గ్రామపరిశుభ్రత, ఇంటి పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత ద్వారానే మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. దోమలను నివారించేందుకు శ్రద్ధ చూపాలని, సీజనల్ వ్యాధులను, విష జ్వరాలను అరికట్టేందుకు తాము చేస్తున్న కృషికి ప్రజలంతా సహకరించాలని, గ్రామ ప్రజలంతా వ్యాధులను దరి చేరకుం డా ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు, గ్రామపంచాయితీ సిబ్బంది, వైద్యసిబ ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి

నేరేడుచర్ల ఆగష్టు 6 ప్రభాతవార్త



నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆచార్య జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆచార్య జయశంకర్ విద్యార్థి దశనుండి మొదలుకొని తన జీవితకాలం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాలు, వివిధ పరిశోధనలు, అధ్యయనాలు చేసి తెలంగాణ సిద్ధాంతకర్తగా కొనియాడబడ్డారని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం ప్రపంచ దృష్టిని ఆకర్షించిందని అటువంటి గొప్ప చరిత్ర తెలంగాణదని అన్నారు. జయశంకర్‌ని తెలంగాణని వేవేరు చేసి చూడలేమని తెలంగాణ కోసం జీవితాన్ని త్యాగం చేసిన ధన్యజీవి అచార్య జయశంకర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.సైదులు, రషీద్‌ఖాన్, నరసింహారావు, మాధవి, నాగమణి, హుష్రూన్, వెంకటేశ్వర్లు, భానుమతి, బికోజి యాదగిరి, బాలు,శ్రీనివాసరెడ్డి, బాలసాహెబ్, సరస్వతి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రూ.60వేల సీఎంఆర్ఎఫ్ అందజేత

మోత్కూర్ ప్రభాతవార్త:

ఇటీవల గ్యాస్ సిలిండర్ పేలి తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధి కొరకై తుంగతుర్తి శాసనసభ్యులు మందల సామెల్ వద్ద సీఎంఆర్ఎఫ్ నిధుల కొరకు అప్లై చేసుకున్న మోత్కూర్ అంగడి బాజర్‌కు చెందిన మహమ్మద్ లతీఫ్ తండ్రి సత్తార్‌లు మోత్కూర్‌లోని స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు కారుపోతుల వెంకట్‌ను సంప్రదించగా వెంటనే స్పందించి ఆసుపత్రి బిల్లులు సేకరించి జిల్లా కాంగ్రెస్ నాయకుడు పైళ్ల సోమిరెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ విధి విధానాలను తెలుసుకొని స్థానిక తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్‌కి అందించగా అట్టి బిల్లుల ద్వారా వచ్చిన రూ.60వేల చెక్కును మంగళవారం లబ్ధిదారుడు మహమ్మద్ లతీఫ్‌కు అందించారు. ఈ



కార్యక్రమంలో జిల్లా మైనార్టీ నాయకులు మహమ్మద్ సమీర్, ఎండీ.అహ్మద్ అలీ, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పురుగుల నరసింహ, గడ్డం లక్ష్మయ్య, పట్టురి అంజయ్య, గుండు శ్రీను, ఎండీ.జానీ, పసునూరి రమేష్, అలకుంట్ల నర్సింహ, మూల నర్సింహ, ఎస్‌కే.హనీఫ్, ఎండీ.అమీర్ తదితరులు పాల్గొన్నారు.




తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

అడ్డగూడూరు ప్రభాతవార్త:

తమతో కలిసి చదువుకొని అనారోగ్యంతో మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. అడ్డగూడూరు పట్టణ కేంద్రానికి చెందిన రాజోజు నరేంద్ర చారి స్థానిక జెడ్పిహెచ్ఎస్ స్కూల్‌లో 2009-10 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివారు. నరేంద్ర చారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషం తెలుసుకొని మంగళవారం వారి వంతుగా రూ.28వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తోట నాగేష్, పయ్యావుల రమేష్, మారిశెట్టి మల్లేష్, లక్ష్మణా చారి, బాలముల నరేందర్, గూడేపు నరేష్, శంకర్, నవీన్, ప్రశాంత్, నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలుకు ధన్యవాదాలు

### -తుంగతుర్తి మీడియా ఇంచార్జ్ కందుకూరి లక్ష్మయ్య

తిరుమలగిరి ప్రభాతవార్త:



తిరుమలగిరి మండల ప్రజల కల నెరవేరిన వేల ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న జూనియర్ కాలేజ్ కల నెరవేర్చిన తుంగతుర్తి శాసనసభ్యులు, ఉద్యమకారుడు మందల సామేలుకు మంగళవారం తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ మీడియా ఇంచార్జ్ కందుకూరు లక్ష్మయ్య ధన్యవాదాలు తెలియజేశారు.

## జూనియర్ కళాశాల మంజూరు

తిరుమలగిరి ప్రభాతవార్త:



మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేసిందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు తెలిపారు. మంగళవారం ప్రిన్సిపాల్ సెక్రెటరీ బి.వెంకటేశం ద్వారా జీవో కాపీని అందుకున్నట్లు తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల తిరుమలగిరిలో లేక ఎంతో మంది పేద విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లి ఎన్నో కష్టాలు పడ్డారని అన్నారు. తిరుమలగిరికి ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేసినందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

మోత్కూర్ ప్రభాతవార్త:

తెలంగాణ జాతిపిత జయశంకర్ జయంతి ఉత్సవాలను మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో, మండలంలోని పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో మంగళవారం జయశంకర్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలామలలు వేసి మున్సిపల్ చైర్మన్ గుర్రంకవిత లక్ష్మీ నరసింహా రెడ్డి, మండల ప్రత్యేక అధికారి బి.యాదయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు పుణ్యబోయిన రమేష్, పట్టణ అధ్యక్షుడు జంగ శీను, బీసీ రిజర్వేషన్ సాధన మితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షుడు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి చేయూత

మోత్కూర్ ప్రభాతవార్త:



మోత్కూర్ మున్సిపాలిటీలో ఎస్సీ గాంధీ నగర్ కాలనీకి చెందిన దేశపాక బాలమ్మ ఇటీవల అనారోగ్య కారణంగా మరణించింది. నిరుపేద కుటుంబం అయినా బాలమ్మ కుటుంబ సభ్యులకు యాదాద్రి జిల్లా రెడ్ క్రాస్ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మీనరసింహారెడ్డి, మోత్కూర్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు మెంట నాగేష్ వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మెంట యాదగిరి, మెంట నరసింహ, కూరెల్లశ్రీరాములు, మెంట శ్రీశైలం, మేడి నవీన్, మేడి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి ఆగష్టు 6 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్షి ్మనరస ింహస్వామి ఆలయ ంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మి నర సిం హస్వామి నిత్య కళా ్యణంను అర్చకులు శా్ర సోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల యంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహి ంచి కళ్యాణతంతు కార్య క్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచా ర్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తల్లి పాల ప్రాముఖ్యత గురించి ఇంటింటి ప్రచారం

మేళ్లచెరువు ఆగష్టు 6 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో మంగళవారం తల్లిపాల వారోత్సవాల కార్య క్రమాల్లో బాగంగా తల్లిపాల విశిష్టత గురించి పోషకాల గురించి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. మండలంలోని కందిబండ, నల్లబండగూడెం, మంగలికుంటతండా, గాంధీనగర్ తండా, వెల్లటూరు, వేపలమాదారం, ఎర్రగట్టుతండ, వెంకటరామాపురం, రామాపురం, హేమ్లతండా, జగ్గుతండా, సాదుతండా, రాగాపురం, కప్పలకుంటతండా, శివబాలాజీనగర్ తండా, యతిరాజాపురంతండ, రేవూరు గ్రామాల్లో అంగన్వాడి కేంద్రాల టీచర్లు, ఆయాలు, తల్లిపాల ప్రాముఖ్యత గురించి ఇంటింటికి వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఉల్లి ప్రియాంక, శ్రీవిద ్య, సునిత, లక్ష్మి, జయమ్మ, శ్రీదేవి, లక్ష్మి, శ్రీవిద్య, ప్రియాంక, శ్రీలత, రత్నకుమారి, వెంకటనర్సమ్మ, విక్టోరియా, విమలాదేవి, అరుణకుమారి, తిరుపతమ్మ, నాగేశ్వరి, నాగమ్మ, వీ రమ్మ, సుమతి, రమాదేవి, నాగమల్లేశ ్వరి, వెంకటలక్ష్మి, సునితతోపాటు గర్బిణీలు, బాలింతలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ప్రారంభమైన భూ సర్వేలు

తిరుమలగిరి సాగర్, అగస్టు 06, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా భూ సమస్యలపైన తిరుమలగిరి (సాగర్) మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. దీనిలో భాగంగా మంగళవారం తిరుమలగిరి (సాగర్) మండలం చింతలపాలెం గ్రామ శివారులో 162 సర్వే నెంబర్‌లో, తిమ్మాయిపాలెం గ్రామ శివారులో 39 సర్వే నెంబర్‌లో, తునికినూతల గ్రామ శివారులో 45 సర్వే నెంబర్‌లో కాస్తు, కబ్జా అధారంగా భూ సర్వేలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, సర్వేయర్లు, రైతులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు జయశంకర్‌సార్ స్ఫూర్తితో ఎదగాలి

### హెచ్ఎం కరుణాకర్‌రెడ్డి

మిర్యాలగూడ, అగస్టు 6 ప్రభాతవార్త




తెలంగాణ సమాజం పట్ల నిరుద్యోగం నిధులు ప్రాంతీయ వివక్షత పట్ల ఎనలేని పోరాటం చేసి జీవితమంతా ద్వారపోసి తెలంగాణ రాష్ట్రఅవిర్భావం కోసం త్యాగం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయునీఉపాధ్యాయులు స్థానిక బకాల్‌వాడ పాఠశాలలో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, నీల్య, చిన్నయ్య, నల్లమేకల వెంకయ్య, అజ్మత్, మాధవి తదితరులు పాల్గొన్నారు. జయశంకర్ తెలంగాణ నీళ్లు, నిధుల,ఉద్యోగాల కోసం ప్రాంతీయతర వలసవాదుల దోపిడిని వ్యతిరేకిస్తూ పొట్టకూటి కోసం వచ్చే వాళ్లను అదరిస్తూనే తెలంగాణ సామాజికంగాఅర్థికంగా ఎదగడానికి విద్యావంతులు కృషి చేయాలని ప్రభాకర్ కస్తూరి కోరారు. అనంతరం శాంతిరెడ్డి ఫౌండేషన్ అధ్వర్యంలో సుధాకర్‌రెడ్డి,వెంకటేష్, పిడిలు సైదులు, శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో విద్యార్థులకు వాలీబాల్స్ క్రీడల దుస్తులను బహుకరించారు.

## ఉరి వేసుకుని మహిళా మృతి

తిరుమలగిరి ప్రభాతవార్త:



తిరుమలగిరి మున్సిపాలిటీ పాత గ్రామంలో మహిళా ఉరి వేసుకొని మృతి చెందిన సంఘ టన మంగళవారం జరిగి ంది. ఎస్ఐ వి.సురేష్ తెలిపిన వివరాల ప్రకారం మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన ముద్దంగుల సుజాత(35) ఇంట్లో ఉరేసుకొని మృతి చె ందినట్లు తెలిపారు. భర్త నరేష్ మృతురాలికి కుమారుడు నగేష్, కూతురు వైష్ణవి ఉన్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నమని ఎస్ఐ తెలిపారు.

# చిత్తశుద్ధిలేని చిరుమర్తికి విమర్శలు చేయడం తగదు

ప్రజల అభివృద్ధిని పట్టించుకోని నాయకుడు
కోమటిరెడ్డి సోదరులపై ఆరోపణలు వెనక్కి తీసుకోవాలి
- బత్తుల ఉషయ్య



*నార్కట్‌పల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త*

అధికారంలోకి వచ్చిన తరువాత నియోజకవర్గ అభివృద్ధి కన్నా తన సొంత అభివృద్ధినే చూసుకున్న చిరుమర్తి లింగయ్యకు కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంపై విమర్శలు చేసే హక్కు లేదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిరుమర్తి చేసిన ఆరోపణలకు సమాధానంగా స్థానిక నాయకులతో కలిసి మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఈ ప్రాంతంకు ఫ్లోరోసిస్ నుండి విముక్తి కలిగించి ప్రజలకు త్రాగు సాగు నీరందించేందుకు ప్రారంభించిన ఉదయసముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేస్తే ఆ పేరు కోమటి రెడ్డి సోదరులకు వస్తుందనే గత ప్రభుత్వంలో ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేయించి పూర్తి చేయలేదని, కేవలం ఎన్నికలకు ముందు ఓట్ల రాజకీయల కొరకు మాత్రమే ప్రాజెక్టును ప్రారంభించినట్లు చేశారని ఆరోపించారు.ఒక పార్టీలో గెలిచి మరో పార్టీకి మారిన ఆయనకు కోమటిరెడ్డి సోదరులు కానీ, రాష్ట్ర ముఖ్యమంత్రి పట్ల గానీ విమర్శించే అధికారం లేదని ఎద్దేవ చేశారు.200 కోట్ల నిధులతో పూర్తి కావలసిన ప్రాజెక్టును అశ్రద్ధ చేయడం వల్ల నేడు అది 500 కోట్ల కు చేరిందని, అప్పుడు అశ్రద్ధ చేసి ఇప్పుడు ప్రాజెక్టును పూర్తి చేయలేదని ఆరోపించడం సమంజసం కాదని అన్నారు.అధికారంలోని వచ్చిన నాటినుండే కోమటిరెడ్డి సోదరులు, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్యమంత్రిని కలిసి ప్రాజెక్టును పూర్తి చేయడానికి పూర్తి కృషి చేస్తున్నారని అన్నారు.గత పది సంవత్సరాలుగా శ్రీశైలం కానీ, సాగర్ కాలవులకు గానీ సరిపడా నీరు చేరలేదని, కానీ ప్రజలకు మంచి చేయాలనే సత్సంకల్పంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి భగవంతుడు కూడా అండగా నిలిచి డ్యాంలలో వరద నీరు చేరిందని, త్వరలో ఉదయ సముద్రం ప్రాజెక్టును పూర్తి చేసి మన ప్రాంతం ప్రజలు రైతులు సుభిక్షంగా ఉండేందుకు మంత్రులు కృషి చేస్తున్నారని అన్నారు.కోమటిరెడ్డి సోదరులు, ఎమ్మెల్యే వేముల వీరేశంలు జిల్లా అభివృద్ధికి చేస్తున్న కృషిని విమర్శించే అధికారం చిరుమర్తికి లేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రచారం సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలో భాగంగా ఇప్పటికే నాలుగు పూర్తి చేసిందని, మిగతావి కూడా త్వరలో పూర్తి చేస్తుందని అన్నారు.రుణమాఫీ అమలు కాలేదని ఇష్టారీతిన వ్యాఖ్య చేసి ప్రజల్లో తప్పుడు వ్యాఖ్యలు వ్యాపించేందుకు బిఆర్ఎస్ చేస్తున్న ప్రయత్నాలను ఆయన ఖండించారు.ఒక వైపు రుణమాఫీ జరిగి రైతులు సంబరాలు చేసు కుంటుంటే ఇటువంటి తప్పుడు వ్యాఖ్యలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ పేరుమీద విడత వారీగా లక్ష రూపాయల రుణాన్ని మాఫీ చేయడానికి రైతులను పెట్టిన ఇబ్బందులను వారు ఇంకా మరవలేదని , కాన నాయకులు మరిచి అవాక్కులు చవాక్కులు పేలుతున్నారని విమర్శించారు.దశలవారీగా గత ప్రభుత్వం చేసిన అరాచకాలను సరిదిద్దుతూ ప్రతి కోణంలో కూడా రాష్ట్రం భవితవ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలనే తపనతో కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి రాష్ట్ర ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామని జిల్లా ఎంపిటిసిల ఫోరం మాజీ అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఇచ్చిన హామీల మేరకు జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించడంతో పాటు ఉద్యోగాల భర్తీని భారీగా చేపడుతున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కొద్ది రోజుల్లో చేసిన కార్యక్రమాలను పది సంవత్సరాలు అధికారంలో ఉన్నా చేపట్టలేదని ముమ్ముందు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి రాష్ట్రం అన్ని రంగాలలో అగ్రగామిగా ఉండేట్లుగా చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.మండలంలో డబల్ బెడ్ రూం ఇండ్లు పేద ప్రజలకు అందాలని అప్పటి ఎమ్మెల్యే వేముల వీరేశం చర్యలు చేపట్టినా చిరుమర్తి లింగయ్య అధికారంలోకి వచ్చిన తరువాత ఎవరికి అవి అందకుండా చేశారని ఇందులోనే వారి చిత్తశుద్ధి అర్థమవుతుందని అన్నారు. కార్య క్రమంలో మండల నాయకులు సట్టు సత్తయ్య, జెరిపోతుల భరత్, కొమ్మనబోయిన మల్లేష్, పుల్లెంల అచ్చాలు, దూదిమెట్ల వెంకన్న, సాము కొండల్ రెడ్డి, రాధారపు భిక్షపతి, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, దామెర ఉదయ్, బొడిగె స్వామి, సంపత్, ప్రజ్ఞాపురం శ్రవణ్,ఇదుకుళ్ళ భిక్షమయ్య, వాసుదేవ్ గట్టు , జిల్లా చిన్న, కల్లూరి నాగరాజు, విజయ్, నడింపల్లి మల్లేష్, సోమనబోయిన లక్ష్మణ్, మహేశ్, విశ్వనాధుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరద కాల్వకు గండి

- హాలియా వాగులోకి వరద నీరు





**హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 6:** ఎలిమినేటి మాధవరెడ్డి వరద కాల్వకు సోమవారం రాత్రి అనుముల మండలంలోని మారేపల్లి శివారులో 36వ కిలో మీటర్ వద్ద గండి పడింది. ఈవరద కాల్వకు గండి వరి ప్రాంతంలో పడడంతో పంట పొలాలకు ముప్పు తప్పింది. గండి పడిన ప్రాంతం నుంచి హాలియా వాగులోకి నీరు ప్రవహిస్తుంది. ఈనెల 2వ తేదీన వరద కాల్వకు రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు నీటిని విడుదల చేశారు. వరద కాల్వకు గండి పడిన విషయాన్ని తెలుసుకున్న అధికారులు నీటిని నిలిపివేశారు. నీరు ఆగిపోవడానికి సుమారు 18 గంటల సమయం పట్టనున్నది. గండి పడిన ప్రాంతాన్ని చీఫ్ ఇంజనీర్ నాగేశ్వర్ రావు, ఈఈఎస్ సత్యనారాయణ, ఏఈ మల్లయ్యలు మంగళవారం సాయంత్రం పరిశీలించారు. సమాచారం తెలియగానే వరద కాల్వకు నీటిని నిలిపివేశామని నీటి ప్రవాహం తగ్గడానికి సుమారు 18 గంటల సమయం పడుతుంది. బుధవారం గండి పడిన ప్రాంతంలో పనులను ప్రారంభించి వెంటనే పూర్తి చేస్తామని వారు తెలిపారు. అదే విధంగా అనుముల మండల వ్యవసాయాధికారి సరిత గండి పడిన ప్రాంతాన్ని పరిశీలించి పంట నష్టపరిహారం జరగలేదని పేర్కొన్నారు. గండిని పూడ్చి వెంటనే సాగునీరందించాలని రైతులు కోరుతున్నారు.

## 11 కేవీ కరెంటు లైన్ల తొలగింపు

*హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 6:*



హాలియా మున్సిపాలిటీలోని హనుమాన్ ఆలయ పునర్ నిర్మాణానికి అడ్డుగా ఉన్న 11 కేవీ కరెంటు లైన్లను నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి ఆదేశానుసారం హాలియా విద్యుత్ ఏఈ బాలు సహకారంతో వార్డు కౌన్సిలర్ గౌని సుధారాణి రాజారమేష్‌యాదవ్‌లు మంగళవారం తొలగించారు. ఈసందర్భంగా ఆలయం చుట్టు పక్కల శుభ్రం చేసి 11కెవీ లైన్లను తొలగించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మోహన్ రావు, కాంట్రాక్టర్ శ్యాంసుందర్‌రెడ్డి, ఆలయ కమిటీ సెక్రటరీ వర్కాల సుధాకర్ రెడ్డి, కాకునూరి చినవారాయణ, సంబంధిత విద్యుత్ అధికారులు,లైన్‌మెన్,విద్యుత్ సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అభయ హస్తం అమలు చేయాలి

*నార్కట్‌పల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త*



ఎస్సీ వర్గానికి చెందిన ప్రతి కుటుంబానికి 'అంబేద్కర్ అభయ హస్తం " పేరుతో 12 లక్షల రుణాలను వెంటనే మంజూరు చేసి అణగారిని వర్గాల కుటుంబాలకు చేయూత నివ్వాలని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, జిల్లా అధ్యక్షుడు నెరిక ముని కుమార్లు డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఏర్పుల లింగస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తహశిల్దార్‌కు ఈ మేరకు వినతి పత్రం అందజేసి మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ డిక్లరేషన్ అమలు చేయడంలో పూర్తిగా విఫలమయిందని అందుకు పరిహారంగా అంబేద్కర్ అభయ హస్తం కార్యక్రమాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మునుకుంట్ల గణేష్, మాజీ కార్యవర్గ సభ్యులు మల్లెబోయిన రమేష్, బిజెవైఎం జిల్లా నాయకులు నడింపల్లి శ్రవణ్ కుమార్, మండల మాజీ అధ్యక్షుడు మిర్యాల ధనుంజయ, ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు అక్కెనపల్లి సత్తయ్య, పాలకూరి రమేష్, పామనగుండ్ల శివ గౌడ్, నోముల రాజు, రావుల తిరుమలేష్, జెరిపోతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా "సార్ " జయంతి వేడుకలు

*నార్కట్‌పల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త*



తెలంగాణ సిద్ధాంతకర్త , జాతిపిత ప్రొ॥ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలను పలు చోట్ల ఘనంగా నిర్వహించారు.మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి తెలంగాణ సాధన కొరకు ఆయన చేసిన విశిష్ట సేవలను కొనియాడి జోహార్లు పలికారు ఎంపిడిఓ(ఎఫ్ఏసి) బి.సుధాకర్.కార్యక్రమంలో ఏపిఓ యాదయ్య, ఏపిఎం సీనియర్ అసిస్టెంట్ రాయుడు, ఇసి డి.రాంబాబు, టిఏ ఆర్‌విఎన్ రెడ్డి తదితర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో మద్యపానం శిక్షార్హం



**నార్కట్‌పల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త**

నార్కట్‌పల్లి మండల కేంద్రం మరియు పరిసర గ్రామాలలో ఎక్కడైనా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే శిక్షార్హం అని అందుకు చట్ట పరమైన చర్యలు తప్పవని నార్కట్‌పల్లి ఎస్సై క్రాంతి కుమార్ హెచ్చరించారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని వివిధ వెంచర్లలో మరియు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారిని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తసుకువచ్చి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు.మరోసారి ఇది పునరావృతమయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తామని వారికి హెచ్చరించారు.

## ఐఐఐటీ బాసలో సీట్ సాధించిన హాలియా విద్యార్థి

*హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 6:*



సోమవారం విడుదల చేసిన ఐఐఐటీలో హాలియాకు చెందిన గోపిశెట్టి సైదులు కుమార్తె గోపిశెట్టి శివాని బాసరలో సీటు సాధించింది. శివాని నాల్గవ తరగతి ప్రైమరీ స్కూల్ అనుములలో, 5వ నుంచి 10వ తరగతి వరకు సికింద్రాబాద్ హకీంపేట్‌లోని తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ స్కూల్‌లో పూర్తి చేసింది. వెయిట్ లిఫ్టింగ్ నేషనల్ స్కూల్ గేమ్స్‌లో పాల్గొని స్పోర్ట్స్ కోటాలో సోమవారం నాడు రిలీజ్ చేసిన బాసర ట్రిబుల్ ఐటీలో స్పోర్ట్స్ కోటా నుండి సీట్ సాధించింది.

# అర్హులైన పేదలందరికీ గృహాలు అందిస్తాం

**- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

*హుజూర్‌నగర్ టౌన్ ఆగష్టు 6 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలో అర్హులైన పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేరుస్తామని పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఫణిగిరి గట్టు వద్ద నిర్మాణంలో ఉన్న సింగిల్ బెడ్‌రూం మోడల్ కాలనీ ఇండ్లను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదర్శ కాలనీలో 112 ఎకరాలలో 2,160 సింగిల్ బెడ్‌రూం ఇండ్లు దసరా నాటికి పూర్తి చేసి పేదలకు అందిస్తామని అన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో ఒక్క పేదవానికి ఇండ్లు ఇవ్వకుండా మాటలతో కాలం గడిపారని అన్నారు. కాంగ్రెస్ మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇండ్లు మొత్తంగా 4.05లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు ఈ ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. మోడల్ కాలనీ ఇం డ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్, అధికారులను ఆదేశించారు. అనంతరం ఐటిఐ కళాశాల, ఏటిసి సెంటర్ నిర్మాణ పనులకు భూ మి పూజ చేసి మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నియోజకవర్గకేంద్రంలో ఐటిఐ కళాశాల, ఏటిసి సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, హౌసింగ్ అధికారులు, ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నాగార్జున సాగర్‌కు కొనసాగుతున్న వరద

*మొదటి పేజీ తరువాయి*

*నాగార్జునసాగర్ 06 ప్రభాతవార్త*



నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతుంది. దీంతో అధికారులు 22 గేట్లను 5 ఫీట్ల మేరకు ఎత్తి అధికారులు నీటిని పులిచింతలకు విడుదల దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం సాగర్‌కు 3,00,995 క్యూసెక్కుల వరద వస్తున్నది. అయితే మొత్తం కిందికి వెళ్తున్నది. క్రస్ట్ గేట్ల ద్వారా 2,55,296 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 7601 క్యూసెక్కులు, కుడి కాలువకు 7878, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 28,420 క్యూసెక్కులు, ఏఎమ్మార్ ప్రాజెక్టుకు 1800 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఇక ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 585.30 అడుగుల వద్ద నీరు ఉన్నది. జలాశయంలో గరిష్ట నీటి నిల్వ 312.50 టిఎంసిలు, ఇప్పుడు 298.30 టిఎంసిల నీరు నిల్వ ఉన్నది. సాగర్ నుంచి భారీగా వరద దిగువకు వెళ్లం దడంతో సూర్యాపేట జిల్లాలోని పులిచింతల ప్రాజెక్టు క్రమంగా నిండు తుంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 175 అడుగులు కాగా, ఇప్పుడు 142.71 అడుగులుగా ఉన్నది. 45.77 టిఎంసిల నీటి నిల్వ సామ ర్థ్యానికి గాను 10.65 టిఎంసీలు ఉన్నాయి. ప్రాజెక్టుకు 74,443 క్యూసెక్కుల వరద వస్తుండగా 25,676 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# పారిశుద్ధ్య పనులకు ప్రత్యేక నిధులు

*మొదటి పేజీ తరువాయి*

పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు అంతగా ఆసక్తి చూపటం లేదు. దీంతో పాఠశాల ఆవరణలో చెత్తాచెదారం పేరుకు పోతుంది. స్కావెంజర్లు లేక ఒకవైపు పారిశుద్ధ్య కార్మికులు రాకపోవడము పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులకు సమస్యగా మారింది. కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులే కూలీలతో పారిశుధ్య పనులు చేయించుకుంటున్నారు. అందుకు సంబంధించి కూలీ పైకం కూడా వారే ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామాల్లో జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే పాఠశాలల శుభ్రతకు ప్రభుత్వము ప్రత్యేక నిధులు కేటాయించింది. పది మాసాలకు సంబంధించి విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నిధులు కేటాయించింది. ఈ మేరకు విద్యాశాఖ ఉన్నత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నెలకు కనిష్టంగా రూ.3వేలు, గరిష్టంగా రూ.20వేలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్‌లలో మరుగుదొడ్లు, ఆవరణ శుభ్రత, మొక్కలకు నీరు పోసేందుకు పాఠశాల సౌకర్యాల నిర్వహణకుగాను గ్రాంటు అందజేస్తారు. జిల్లా మినరల్ ఫండ్ ట్రస్ట్ నుంచి ఈ నిధులు విడుదల చేసి ఆదర్శ కమిటీ ఖాతాల్లో జమ చేస్తారు. సమగ్ర శిక్ష కింద అందిస్తున్న కాంపోజిట్ స్కూల్ గ్రాంట్‌కు అదనంగా నిధులు ఇస్తారు. శుభ్రతకు సంబంధించిన మెటీరియల్ ఖర్చును దీని నుంచి భరించాలి. ఉన్నతాధికారులకు వినతి పత్రాలను అందజేశారు. పాఠశాలల్లో పారిశుద్ధ్య సమస్య తీవ్రమైనందున పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వము ఈ మధ్యకాలంలో బాధ్యతలను అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పగిస్తూ ప్రత్యేకంగా నిధులు కేటాయించింది. ఒకటి నుండి 30 మంది విద్యార్థులు పాఠశాలల్లో ఉంటే నెలకు రూ.3వేలు పారిశుద్ధ్య పనులకు నిధులు మంజూరు చేస్తారు. 31 నుండి 100 మంది విద్యార్థులు పాఠశాలల్లో ఉంటే రూ.6వేలు నిధులు కేటాయిస్తారు. 101 నుండి 250 మంది విద్యార్థులు పాఠశాలల్లో ఉంటే నెలకు రూ.8వేలు, 251 నుండి 500 మంది విద్యార్థులు ఉంటే నెలకు రూ.12వేలు, 501 నుండి 750 మంది విద్యార్థులు పాఠశాలల్లో ఉంటే నెలకు రూ.15వేలు, 750 మంది కంటే ఎక్కువ మంది ఉంటే నెలకు రూ.20వేలు పాఠశాలల పరిశుభ్రతకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తారు. నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 700 ప్రాథమిక, 81 ప్రాథమికోన్నత, 217 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 1126 ప్రాథమిక, 128 ప్రాథమికోన్నత, 229 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 48 ప్రాథమిక, 70 ప్రాథమిక ఉన్నత, 171 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ప్రత్యేక నిధులకు సంబంధించి జీవో జూలై 30న విడుదల చేశారు. జీవో 21 ప్రకారము పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వము స్కావెంజర్లను తొలగించిన నేపథ్యంలో మూడేళ్లుగా పారిశుధ్య పనులకు నిధులు లేక ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. నిధులు మంజూరు చేయడంతో పాటు స్కావెంజర్లను కూడా నియమిస్తే బాగుంటుందని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు.

## స్థలం చూపించగానే మునగాలకు జూనియర్ కాలేజీ మంజూరు

**-మంత్రి ఉత్తమ్**

*మునగాల ప్రభాతవార్త:*

65వ నెంబర్ జాతీయ రహదారిపై ఉన్న మునగాల మండలానికి ప్రభుత్వ ఊనియర్ కళాశాలను వెంటనే ఏర్పాటు చేయిస్తానని రాష్ట్ర భారీ నీటిపారుదల, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. జమీందారీ వ్యతిరేక సాయుధ పోరాటంలో మునగాల పరిగణకు ఒక ప్రత్యేకత ఉందని హైవేపై ఉన్నప్పటికీ నేటి వరకు జూనియర్ కళాశాల లేకపోవడంతో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులు కోదాడ, సూర్యాపేట, నడిగూడెం మండలాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని మునగాల చెందిన సామాజిక కార్యకర్త గంధం సైదులు మంత్రి ఏర్పాటు చేసిన రివ్యూలో మంత్రి దృష్టికి తేవడం జరిగింది. మొనగాల మండలంకు చెందిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నేను మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. సమస్యను సానుకూలంగా విన్న మంత్రి తక్షణమే జూనియర్ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, అందుకు అవసరమైన స్థలాన్ని చూపించాలని కోరారు. ఇందుకు అవసరమైన స్థల సేకరణ విషయంలో ప్రజా ప్రజాప్రతినిధులు, రాజకీయా నాయకులు, అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త సైదులు మంత్రికి కృతజ్ఞతలు చెప్పడం జరిగింది.

## తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన వ్యక్తి జయశంకర్

**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*



తెలంగాణ ఏర్పడితే ఈ ప్రాంత ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన వ్యక్తి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమానికి ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్ని అంకితం చేశారని కలెక్టర్ అన్నారు. 1969 తెలంగాణ ఉద్యమంలో అంతకు ముందు జరిగిన నాన్ ముల్కీ ఉద్యమంలో ఆయన ఎంతో కృషి చేశారని ముఖ్యంగా ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు తన రచనల ద్వారా తెలంగాణ భావజాలాన్ని వ్యాప్తి చేయడంలో తనదైన శైలిలో కృషి చేశారని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ రాజ్యలక్ష్మి, హౌసింగ్ పిడి రాజ్‌కుమార్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, కలెక్టర్ కార్యాలయ ఏఓ మోతీలాల్, తదితరులు ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

## విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదు

**-జిల్లా కలెక్టర్ హనలుమంత్ కే.జెండగే**

*గుండాల ప్రభాతవార్త:*





విధుల పట్ల అలసత్వం వహిస్తే బాధ్యులపై శాఖ పరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే హెచ్చరించారు. మండలం లోని మాసాన్‌పల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాలలో పాల్గొని గ్రామాల అభివృద్ధికి అందరూ తోడ్పడాలన్నారు. పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా నిర్వహించిన మంచినీటి నల్లాల మరమ్మత్తులు, వాష్ రూమ్ రిపేర్లు, కిచెన్ ప్లాస్టరింగ్ పనులను పరిశీలించారు. విద్యార్థులకు వడ్డించిన మధ్యాహ్న భోజనం పరిశీలించారు. గ్రామ నర్సరీని పరిశీలించి మొక్కలు షిఫ్టింగ్ గ్రేడింగ్, వచ్చే సంవత్సరానికి కన్వర్షన్ కోసం సిద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి గూడ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ జలకుమారి, ఆర్‌డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ ఆనంద్, ఇంచార్జ్ ఎంపీవో ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి ఓపి సేవల వివరాలు, మందులకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వనజ ఉన్నారు.



## ఆర్యవైశ్యుల్లో ఉన్న పేదలను ఆదుకోవాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సమావేశ మంగళవారం పట్టణంలోని హనుమాన్వాడ వాసవి భవన్‌లో అధ్యక్షులు ఎం.శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. మహాసభ రాష్ట్ర కార్యదర్శులు అర్థం లక్ష్మయ్య, గంప శ్రీనివాస్ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలుగు విశ్వవిద్యాలయానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలని తీర్మానం చేశారు. అదేవిధంగా పేద ఆర్యశైశ్యులను ప్రభుత్వము ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బిజిగం సంతోష్ కుమార్, మార్త వెంకటేశం, జగిని మధుసూదన్, చీకటిమల్ల వెంకటేశ్వర్లు, పసుపునూరి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## ఆవాజ్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి


భువనగిరి రూరల్,ప్రభాతవార్త:




ఈనెల 10, 11న భువనగిరి పట్టణం శ్రీ శ్రీనివాస ఫంక్షన్(దివ్య) హాల్‌లో జరిగే ఆవాదు రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని, ఆవాజ్ ప్రజా సంఘాల జిల్లా కమిటీల సంయుక్త సమావేశం దుంపల మల్లారెడ్డి స్మారక భవనంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆహ్వాన సంఘం అధ్యక్షులు షేక్ మీరా చౌదరి మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ప్రజాతంత్ర లౌకికవాదులు ఈ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని, ఈ విద్య వైజ్ఞానిక శిక్షన తరగతులకకు ఎలాంటి రాజకీయ ప్రోద్బలం లేదని, కేవలం రాజ్యాంగ హక్కులపై ప్రజలను చైతన్య పరచడమే ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ ఎంప ఇక్బాల్, ప్రధాన కార్యదర్శి మీర్ ఖాజా అలీ షేక్ హామీద్ పాషా, తురక కాశీల రాష్ట్ర కార్యదర్శి ఇమామ్ పాషా షేక్ లతీఫ్, జర్నలిస్టు వివేకానంద, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, ఎండి.సలీం, మాజీ ఎస్ఎఫ్ఐ ఆవాజ్ నాయకులు ముక్తార్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జయశంకర్ జయంతి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



తెలంగాణ సిద్ధాంత కర్త ప్రో జయశంకర్ జయంతి కార్యక్రమం మంగళవారం పట్టణంలో అమర వీరుల స్మారక స్తూపం వద్ద విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షుడు దేవరకొండ నర్సింహా చారి ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, రాష్ట్ర సేవాదళన నాయకులు పిట్టల బాలరాజులు ముఖ్యఅతిథులుగా పాల్గొని జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తంగళ్ళపల్లి గిరిధర చారి, వెల్దుర్తి రఘునాధన చారి, మహంకాళి సురేష్ చారి, నామోజు రాజు చారి, రాళ్ళబండి కృష్ణచారి, బాషపల్లి ఆంజనేయులు చారి, యెర్రోజు నరేష్ చారి, శ్రీనివాస చారి, కానుగాంటి ప్రేమ్, మెడి కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 8వ తేదీన సమ్మెను జయప్రదం చేయాలని మంగళవారం స్థానిక డిపిఓకి సమ్మె నోటటీస్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిషన్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ఈనెల 8వ తేదీన జరిగే సమ్మెను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా రాష్ట్ర కన్వీనర్ పొట్ట యాదమ్మ, జిల్లా అధ్యక్షులు బందెల బిక్షం, జిల్లా కార్యదర్శి గడ్డం ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ క్రీడాకారులకు దస్తులు పంపిణీ

నేరేడుచర్ల ఆగష్టు 6 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కబడ్డీ క్రీడాకారులకు శాంతిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నవనామి కన్‌స్ట్రక్షన్స్ సహకారంతో మంగళవారం క్రీడా దుస్తులు, వాలీబాల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఆర్ఎస్ రిటైర్డ్ అసిస్టెంట్ కమీషనర్, అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు శాంతిరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ చందా సుధాకర్‌రెడ్డి, సభ్యులు జిన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి, బాల వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు ఎల్.శ్రీనివాస్, పిడిలు ఏసుపాదం, మైసయ్య, ఉపాధ్యాయులు రాఘవరెడ్డి, వెంకటేశ్వర్లు, శ్యాంసుందర్, సైదులు, అనిల్‌కుమార్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇరువురి దొంగల అరెస్ట్, రిమాండ్

నేరేడుచర్ల ఆగష్టు 6 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంశివారులో ఇరువురు దొంగలను మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్ పంపినట్లు హుజూర్‌నగర్ సిఐ చరమందరాజు తెలిపారు.సిఐ వివరాల ప్రకారం మాడుగులపల్లి మండలం అబంగాపురం గ్రామానికి చెందిన షేక్ సోహెల్ జూలై 31న ట్రాక్టర్‌పై నేరేడుచర్ల నుండి పెన్‌పహాడ్ మండలం అనాజిపురం గ్రామానికి వెళుతుండగా పెంచికల్‌దిన్న గ్రామానికి చెందిన సిద్దపంగ నరేష్, పత్తేపురం గ్రామానికి చెందిన సిద్దపంగు అజయ్‌కుమార్‌లు కారుతో సోహైల్‌ను వెంబడించి మార్గమధ్యంలో పెంచికల్‌దిన్న గ్రామంలో ట్రాక్టర్‌ను ఆపి చేతులతో కొట్టి సెల్‌ఫోన్‌ను పగులకొట్టి అతని వద్ద ఉన్న రూ.20 వేలు అపహరించుకొనిపోయినట్లు తెలిపారు. అపహరించుకొని పోయిన రూపాయలను జల్సాలకు రూ.11 వేలను ఖర్చు చేసి నేడు పెంచికల్‌దిన్న గ్రామానికి వచ్చి నేరానికి ఉపయోగించిన కారును దాచిపెట్టి కల్లూరు గ్రామ శివారులో ఉండగా వీరిని అరెస్ట్ చేసి వారి వద్ద ఉన్న రూ.9 వేల నగదు, కారును స్వాధీనం చేసుకొని కేసు నమోదుచేసి అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. సిఐ వెంట ఎస్ఐ రవీందర్‌నాయక్, పోలీస్ సిబ్బంది మురళి, చారి, విష్ణు, వెంకన్నలు ఉన్నారు.




## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

నేరేడుచర్ల ఆగష్టు 6 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలంలోని కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్దిదారులకు మంగళవారం తహసిల్దార్ సురగి సైదులు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా తహసిల్దార్ మాట్లాడుతూ మండలంలో మొత్తం 44 మంది లబ్దిదారులకు చెక్కులు మంజూరు కాగా వాటిలో కళ్యాణలక్ష్మి చెక్కులు 38 మంది లబ్దిదారులకు, షాదీము బారక్ చెక్కులు 6గురికి అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కౌన్సిలర్ కొణతం చిన వెంకటరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ చంద్రమ్మ, జూనియర్ అసిస్టెంట్ అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

నేరేడుచర్ల ఆగష్టు 6 ప్రభాతవార్త



నేరేడుచర్ల ప్రాథమిక పాఠశాలలో 12 సంవత్సరాలు ఉపాధా య్యయుడిగా, ఇంఛార్జ్ ప్రధానోపాధ్యాయులుగా సేవలందించి పదోన్నతి పొంది ప్రాథమిక పాఠశాల గుడుగుంట్లకు బదిలీ అయిన ఒగ్గు రమేష్‌ని మంగళవారం ప్రధానోపాద్యాయులు చల్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాద్యాయులు బట్టు మధు, ఉపాద్యాయినిలు కె.అనసూర్య, కందిబండ అనసూర్య, అన్నపూర్ణ, విజయ, భూదేవమ్మ,అంగన్వాడి టీచర్ ఉపేంద్ర, ఫాతిమా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమా చాలీసా పారాయణములు

మేళ్లచెరువు ఆగష్టు 6 ప్రభాతవార్త

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసా పారాయణములు, సింధూరంతో, వివిధ రకాల పూలతో అలంకరణలు, తమలపాకులతో సహస్రనామ అర్చనలు, పంచామృతాభిషేకములు, హారతులు, అన్నప్రసాద వితరణ, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. శ్రీఇష్టకామేశ్వరి సమేత స్వయంభు శంభులి ంగేశ్వరస్వామి ఆలయంలో, శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీగోదా భూనీల సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణమాసం, మంగళవారం సందర్భంగా మంగళగౌరి వ్రతాలు, శ్రీసత్యనారాయణ స్వామివారి ఆవిర్భావ ఉత్సవ కార్యక్రమాలలో భాగంగా అబిషేకములు, అర్చనలు, హారతులు, గుడిసేవలు కను ్నల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో శెట్టి రాజకుమార్, ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచారు ్యలు, నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, నరగిరినాథుని రంగభట్టరాచారు ్యలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నర్సాపురం గ్రామాన్ని సందర్శించిన డిఎల్పివో

## -స్వచ్ఛదనం-పచ్చదనంలో పాల్గొన్న శ్రీకాంత్ రెడ్డి

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం నరసాపురం గ్రామాన్ని మంగళవారం డిఎల్పిఓ శ్రీకాంత్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా 2వ రోజు నర్సాపూర్ గ్రామంలో డిఎల్పిఓ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీఓ కిషన్, పంచాయతీ కార్యదర్శి ర్యాలీ నిర్వహించి, మొక్కలు నాటి గ్రామంలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. తదనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛతను పచ్చదనంపై అవగాహన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

# మాజీ పట్వారి మృతి

రాజాపేట ప్రభాతవార్త:



బేగంపేట గ్రామంలో మాజీ పట్వారీ విఆర్ఓ ఇండ్ల సత్తయ్య(73) మంగళవారం అనారోగ్యం బారిన పడి మరణించారు. రాజాపేట మండలం, యాదగిరిగుట్ట మండల విఆర్వో చక్కగా బాధ్యతలు నిర్వర్తించి ఎంతో మందికి సేవలు అందించారు. అతనికి 2010లో ఉత్తమ విఆర్ఓ అవార్డు కూడా అందజేశారు. రిటైర్మెంట్ అయిన తరువాత ఆయనకున్న మంచి పేరుతో రిజర్వేషన్లో తన భార్య 2013లో గ్రామ సర్పంచ్గా ఎన్నిక కాగా సత్తయ్య గ్రామ ప్రజలకు ఎన్నో సేవలు అందించారు. ఇతని మృతి పట్ల గ్రామ ప్రజలు, మాజీ సరసంపచి పంబ కరుణాకర్, ఇతర పార్టీ పెద్దలు సానుభూతి తెలియజేశారు. ఇతని అంత్యక్రియలు స్వగ్రామం బేగంపేటలో బుధవారం రోజు జరుగనున్నాయని తెలిపారు.

# తల్లిపాలు అమృతం

## -ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణ

రాజాపేట ప్రభాతవార్త:

తల్లిపాలు అమృతం అని ఐసిడిఎస్ అంగన్వాడీ సూపర్వైజర్ రమణ




అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అంగన్వాడీ కేంద్రం-2 రాజాపేటలో తల్లులతో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో తల్లుల సమావేశపరిచి వారికి ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణ తల్లిపాల ప్రాముఖ్యత గురించి, తల్లిపాల వలన లాభాలను-డబ్బా పాలవల్ల వచ్చే నష్టాలను తల్లులకు వివరించారు. సమావేశానంతరం అంగన్వాడీ టీచర్ పార్వతితో కలిసి గృహ సందర్శన ద్వారా రెండు సంవత్సరాల లోపు పిల్లల తల్లులకు తల్లిపాల గురించి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు. పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# పాఠశాల విద్యార్థులకు టై బెల్టులను అందజేసిన చెన్న కిష్టయ్య

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య టై, బెల్టులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు టై, బెల్టులు అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దాతలు సహకరించడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి, జర్నలిస్టు తునికి శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఉపేందర్ రావు, డిఎస్ చారి, బిక్షమయ్య, సతీష్, వి.రావు, మాధురి, మధుకర్, హరిత, అంబాజీ, చంద్రమౌళి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సేవా సమితి అధ్యక్షుడు మాటూరి శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం చల్లూరు ప్రజాసేవ సమితి అధ్యక్షులు మాటూరి శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘట్కేసర్ ఏదులాబాదు వద్ద సోమవారం కట్ట మైసమ్మ అమ్మవారి దగ్గర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులందరూ పాల్గొని అత్యంత ఆత్మీయుల మధ్యన ఘనంగా ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షులు మాట్లాడుతూ.. సేవా సమతి కార్యక్రమాలు మున్ముందు మరింత విస్తరించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులందరూ పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్, మాటూరి శ్రీనివాస్ గౌడ్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సేవలో మరింత ముందుకెళ్లాలని ఆయన ఆశించారు.

# ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్కు నివాళులు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం పాముకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందా రమేష్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి.సత్యానందం, ఎస్.పారిజాత, డి.గణేష్, ఎం.నారాయణ, ఎం.విజయలక్ష్మి, జి.బాలరాజు, జి.రామాదేవి, ఏ.ప్రభ, వి.శ్రీనివాస్, ఎ.యూన్నిలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.




# సుష్మాస్వరాజ్కు బీజేపీ ఘననివాళి

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట బీజేపీ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి యాదవ్ ఆధ్వర్యంలో మాజీ కేంద్ర మంత్రి సుష్మా స్వరాజ్ వర్ధంతి వేడుకలు భారతీయ జనతా పార్టీ యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు అజ్మీరా కిషన్ నాయక్, ఎస్టీ మోర్చా అధ్యక్షులు హీరావత్ శీను నాయక్, మండల ప్రధాన కార్యదర్శి గజం సంతోష్ కుమార్, విజయ్, మధు, రవి, బొమ్మ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పలుగుల మైసమ్మ తల్లి బోనాల జాతరను విజయవంతం చేయాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

శ్రీ పలుగుల మైసమ్మ తల్లి బోనాల జాతరను విజయవంతం చేయాలని వాసాలమర్రి గ్రామ దేవతల కమిటీ సభ్యులు కోరారు. మంగళవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ శివారులో గల పలుగుల మైసమ్మ దేవాలయం ఆవరణలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 17న బొడ్రాయి పూజా కార్యక్రమం, 18న ఉదయం పలుగుల మైసమ్మ దేవికి మైలలు తీయడం అనంతరం అభిషేకం కుంకుమార్చన బోనాలు, ఒడి బియ్యం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బోనాల పండుగను గ్రామంలోని అన్ని కులాలవారు ఏకమై నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసాలమర్రి గ్రామ దేవతల కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పీహెచ్సీ డాక్టర్ను సన్మానించిన గ్రామీణ వైద్యులు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నూతనంగా వచ్చిన డాక్టర్ స్వప్నను గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పిసికే నర్సింగరావు, ఆయుష్ అనుభవ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి, ప్రధాన కార్యదర్శి దుగ్యాల రవికుమార్, మండల ఉపాధ్యక్షుడు కొంరబోయిన బాలయ్య, డాక్టర్ రాహుల్, డాక్టర్ రాహుల్ కుమార్ గౌడ్, ఏఎన్ఎంలు కరీంబి, పద్మావతి, హెల్త్ అసిస్టెంట్ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయం వద్ద జయశంకర్కు ఘన నివాళి

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట తహసిల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ప్రొఫెసరన జయశంకర్కు మంగళవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నారికేళ సమర్పణ తహసిల్దార్ దామోదర్ గావించారు. జయశంకర్ గూర్చి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.